

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


ఇంటికి చేరిన ముఖ్యమంత్రి!

2

చరిత్రలో నిలిచిపోయేలా సీఎం చంద్రబాబు సేవలు: - మంత్రి కొల్లు రవీంద్ర

15

# విలయంపై విజయం!

- వరద విపత్తును సంఘటితంగా ఎదుర్కొన్నాం
- ప్రజలు, అధికారుల సహకారం మరువలేను
- బాధితులు ప్రతి ఒక్కరూ నిలదొక్కుకునేలా చేస్తా
- వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేసిన గత పాలకులు
- వాళ్ల నిర్లక్ష్యానికి ప్రజలు మూల్యం చెల్లించాల్సివచ్చింది
- రాజకీయ నేరగాళ్ల భరతం పడతా..
- బుడమేరు గండ్లు పూడ్చివేతను పరిశీలించిన సీఎం
- మంత్రుల పనితీరుకు ముఖ్యమంత్రి ప్రశంసలు



2 లో

## దిగ్విజయం.. 'ఆపరేషన్ ఫ్లడ్'!

బెజవాడ @.. టెన్ డేస్.. టెన్ నైట్స్..

- పక్కా ప్రణాళికతో సహాయక చర్యలు
- చంద్రబాబు విజనే.. పెద్ద రక్షణ గోడ
- టీం సీబీఎన్ సమన్వయం అత్యద్భుతం
- అహరహం శ్రమించిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- సీఎం వేగానికి పరుగులు తీసిన యంత్రాంగం
- క్రమంగా తేరుకుంటున్న విజయవాడ
- పనుల పూర్తికి డెడ్‌లైన్ పెట్టిన ముఖ్యమంత్రి
- కొత్త పాఠాలు నేర్పిన బుడమేరు వరద
- భవిష్యత్ రక్షణ చర్యలకూ ఓ కేస్ స్టడీ
- ఓ పీడకలగా మిగిలిన బెజవాడ విషాదం

3 లో



## సామాజిక బాధ్యత తీసుకోవాల్సిన తరుణమిది

- ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతులపై చర్చ

4

## వాళ్లను వదిలేది లేదు!

బోట్లు వదిలిన వాళ్లపై కఠినచర్యలు: చంద్రబాబు

2



ముఖ్యమంత్రి ఆదేశాలతో

## ఇక ఆపరేషన్ బుడమేరు..!

- ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు
- భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు రాకుండా పకడ్బందీ చర్యలు
- మంత్రి నారాయణ వెల్లడి



- వివరాలు 12 లో..

## 'బోట్ల' వెనుక భారీ కుట్ర

- కొట్టుకురాలేదు,కొట్టుకొచ్చేట్లు చేశారు
- బ్యారేజీ విధ్వంసానికి సిద్ధమయ్యారు
- జగన్ బ్యాచ్‌పై దేశద్రోహం కేసులు పెట్టాలి
- హోంమంత్రి అనిత ఆగ్రహం



- వివరాలు 14 లో..

ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి

## ఇసుక బోట్లతో ప్లాన్

- కుట్ర వెనుక జగన్‌రెడ్డి, సజ్జల, నందిగం సురేష్, తలశిల
- ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని వైసీపీ నేతల కుట్ర
- పాత్రధారులతో పాటు సూత్రధారులను అరెస్టు చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్



- వివరాలు 13 లో..

లక్షల మంది జలసమాధికి

# జగన్ కుట్ర

- పథకం ప్రకారమే బ్యారేజీపైకి బోట్లు
- ప్లాన్ జగన్‌ది.. అమలు చేసింది తలశిల, నందిగం
- కుట్రలు కప్పిపెట్టుకునేందుకే ప్రభుత్వంపై విషప్రచారం
- వైసీపీపై మండిపడ్డ మంత్రి లోకేష్

5



## వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశాలు

4

ఉత్తరాంధ్రపై

## దృష్టిపెట్టండి

ఆ ప్రాంత మంత్రులకు బాధ్యతలు అప్పగించిన సీఎం



4

వరద నష్టంపై

## కేంద్రానికి ప్రాథమిక నివేదిక

నిర్మలా సీతారామన్‌తో పయ్యావుల భేటీ బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి



4

# విలయంపై విజయం!



**వరద విలయాన్ని పదిరోజుల్లో సమర్థంగా.. సంఘటితంగా ఎదుర్కొన్నాం. విపత్తును అధిగమించడంలో మంత్రులు, అధికారులు, ప్రజల సహకారం మర్చిపోలేను. గత పాలకుల నిర్లక్ష్యానికి ఏడు లక్షల ప్రజలు మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఇది క్షమించరాని విషయం. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడంవల్లే విజయవాడకు ఈ దుస్థితి వచ్చింది. బుడమేరు గండ్ల పూడ్చివేతలో మంత్రులు రామానాయుడు, లోకేష్‌ల సమన్వయం, అకుంఠిత దీక్షకు అభినందనలు. విపత్తును అధిగమించడానికి వెన్నంటివున్న మంత్రులను ప్రశంసిస్తున్నా. ఓటు వేసి గెలిపించలేదన్న కక్షతో ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేందుకు కుట్ర చేసిన ఎవ్వరికీ వదిలేది లేదు. త్వరలోనే ఈ రాజకీయ నేరగాళ్ల భరతం పడతా.**

**- ముఖ్యమంత్రి చంద్రబాబు**



- వరద విపత్తును సంఘటితంగా ఎదుర్కొన్నాం
- ప్రజలు, అధికారుల సహకారం మరువలేను
- బాధితులు ప్రతి ఒక్కరూ నిలదొక్కుకునేలా చేస్తా
- వ్యవస్థలను చిన్నాభిన్నం చేసిన గత పాలకులు
- వాళ్ల నిర్లక్ష్యానికి ప్రజలు మూల్యం చెల్లించాల్సివచ్చింది
- రాజకీయ నేరగాళ్ల భరతం పడతా..
- బుడమేరు గండ్లు పూడ్చివేతను పరిశీలించిన సీఎం
- మంత్రుల పనితీరుకు ముఖ్యమంత్రి ప్రశంసలు

విజయవాడ (చైతన్య రథం): ప్రజలు, అధికారుల సహకారంతో 10 రోజుల్లో భారీ విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పదోరోజు పర్యటించిన ఆయన బుడమేరు గండ్లు పూడ్చిన ప్రదేశాలకు కాలినడకన వెళ్లి పరిశీలించారు. గండ్లు పడిన తీరు, వరద ప్రవాహం గురించి అధికారులు సీఎంకు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇతర ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తున్నామని, అంతిమంగా ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసి.. అంతా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ చరిత్రలో రికార్డుస్థాయి వర్షపాతం నమోదైంది. ప్రకృతి కన్నెరజేసిందన్నారు. కృష్ణానదిలో రికార్డుస్థాయిలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద రావడం, డ్రెయిన్లు పొంగడం, అదే సమయంలో బుడమేరుకు పెద్దఎత్తున నీరు రావడం.. ఇలా అన్నీ కలిసి ప్రజా జీవితాన్ని అతలాకుతలం చేశాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 'మూడు రోజులపాటు ఏంచేయాలో.. ఎలా ఎదుర్కోవాలో అర్థం కాలేదు. గత పాలకులు ఐదేళ్లలో వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేశారు. భ్రష్టు పట్టించారు. గత ఐదేళ్లుగా బుడమేరు అక్రమణలకు గురైంది. అక్రమ కట్టడాలకు ఆలవాలమైంది. అక్రమ రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నారు. ఇంకా చెప్పాలంటే బుడమేరు పూడుకుపోయే దశకు చేరింది. ఐదేళ్లలో చెత్తాచెదారం తీయకపోవడంవల్ల.. వ్యర్థాలు పేరుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారాయి. గత ప్రభుత్వం బుడమేరు గట్లను పట్టించుకోకపోవడం వల్ల దాదాపు 6 లక్షల మంది ప్రజల అతలాకుతలమయ్యాయన్నారు. దుర్మార్గ పాలనవల్ల లక్షలాదిమంది కష్టపడే పరిస్థితి వచ్చింది. బుడమేరును కట్టడి చేయకపోవడం వల్ల విజయవాడలో పరిస్థితి ఎలావుందో అందరూ చూశారు. గండ్లు పడకుండా ఉండివుంటే ఇంతకష్టం ఉండేది కాదు. రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు, జలవనరుల అధికారులు రేయింబవళ్లు కష్టపడి బుడమేరుకు పడిన మూడు గండ్లను పూడ్చారు. ఇప్పటికీ కొంత లీకేజీలు ఉన్నాయి. ఇంకా కట్టను బలోపేతం చేస్తున్నామన్నారు. మంత్రి నిమ్మల రామానాయుడుతో నారా లోకేష్ సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని పర్యవేక్షించారు. డ్రోన్ లైవ్ ద్వారా గండ్ల పూడ్చివేత పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాం. అధికార యంత్రాంగం అహర్నిశలు శ్రమించింది. ప్రజలు సైతం సహకరించారు కనుకే.. విపత్తునుంచి బయటపడ్డాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు.

ప్రతి ఒక్క ఇంటికీ ఆహార పొట్లాలు పంపించాలని ప్రయత్నించామని, ఒకరోజు 10 లక్షల ఆహార పొట్లాలు పంపిణీ జరిగిందని సీఎం అన్నారు. హెలికాప్టర్లు, డ్రోన్ల సాయంతో బాధిత ప్రజలకు ఆహారం, తాగునీరు అందించామని, ఎంత ప్రయత్నించినా చివరన ఉండే ప్రజలకు సరిగా సాయం అందించలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

వరద బాధితులకు సాయం చేసేందుకు అనేకమంది దాతలు ముందుకొస్తున్నారన్నారని సీఎం చంద్రబాబు వెల్లడించారు. కొందరు ఆర్థికసాయం చేస్తుంటే.. మరికొందరు ఆహారం, వస్త్రాలు సాయం చేస్తున్నారన్నారు. అందరూ సాయం చేస్తుంటే గత పాలకులు మాత్రం విషం చిమ్ముతున్నారని వాపోయారు. తనను ఓడించిన ప్రజలపై కక్ష తీర్చుకోవాలనే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ప్రాంతాల్లో 10 రోజులు మంత్రులు, ఉన్నతాధికారులు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది కష్టపడి పనిచేశారన్నారు. అధికార యంత్రాంగాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. రాష్ట్ర, జిల్లా అధికార యంత్రాంగం చేసిన త్యాగాలు చరిత్ర గుర్తుపెట్టుకుంటుందన్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ, ఆర్మీ సాయంతో వరద సహాయక చర్యలు త్వరితగతిన చేపట్టామన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లు పెట్టి ఎప్పటికప్పుడు వరద పరిస్థితిపై సమీక్ష చేసి ప్రాణనష్టం, పంటనష్టం తగ్గించగలిగాంకానీ ఆస్తినష్టం తగ్గించలేకపోయామన్నారు. ఇళ్లలోని గృహోపకరణాలన్నీ నీట మునిగిన పరిస్థితి. ప్రజలను ఆదుకునేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఫైరింజన్ల సాయంతో ఇళ్లు శుభ్రం చేయిస్తున్నామని సీఎం వివరించారు.

ప్రతి ఒక్క ఇంటికీ ఎన్యూమరేషన్ టీమ్‌ను పంపించామని, యాప్ ద్వారా డేటా సేకరించామన్నారు. లక్ష కుటుంబాల డేటాను అప్‌డేట్ చేశామన్నారు. విజయవాడలోనే కాదు లంక ప్రాంతాల్లో గ్రామాలు సైతం దెబ్బతిన్నాయి. కొల్లేరు ప్రాంతం దెబ్బతింది. ఏలేరు దిగువ ప్రాంతం దెబ్బతింది. విశాఖపట్నంలో కొండచరియలవల్ల కొంతప్రాంతం దెబ్బతింది. వాటన్నింటిపై అధ్యయనం చేస్తున్నామన్నారు.

వాహనాల స్పేర్‌పార్ట్స్‌కు కూడా 100 శాతం సబ్సిడీ ఇచ్చేలా కంపెనీలతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రజలు కోలుకొని ధైర్యంగా ముందుకువెళ్లే వరకు అండగా ఉంటామన్నారు.

బుధవారం నుంచి ఉత్తరాంధ్రలో పర్యటించనున్నట్లు చంద్రబాబు తెలిపారు. ఏలేరు బాధితులు, విశాఖ బాధితులను పరామర్శిస్తానన్నారు. అనంతరం నందివాడ, కొల్లేరు, బాపట్ల లంక బాధితులను, వేమూరు బాధితులను పరామర్శిస్తానని సీఎం చంద్రబాబు వివరించారు.

'సూర్యాస్తమయం అయ్యాక యుద్ధం చేయకూడదనే నియమాలుంటాయి. కానీ మేం రాత్రింబవళ్లు కష్టించి పనిచేశాం. వరద సహాయక చర్యల్లో రాత్రింబవళ్లు పనిచేసి ఎందరికో స్ఫూర్తి నింపిన ప్రతి ఒక్కరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా. సమాజం కోసం చూపిన చొరవగా సీఎం చంద్రబాబు అభివర్ణించారు. మీడియా ప్రతినిధులు సైతం ప్రభుత్వ సమాచారం ప్రజలకు చేరవేయడంలో బాగా పనిచేశారని అభినందించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధుల కృషిని కొనియాడారు. పాఠశాల విద్యార్థులు కిడ్డీ బ్యాంకుల్లో నుండి డబ్బు తీసుకొచ్చి వరద బాధితులకు అందించమని సాయం చేయడం ఆనందాన్నిచ్చిందన్నారు.

## ఇంటికి చేరిన ముఖ్యమంత్రి!

విజయవాడ (చైతన్య రథం): భారీ వర్షాలతో పోటెత్తిన బుడమేరు వరదపై విజయం సాధించిన ఆనందంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉండవల్లి నివాసానికి బయలుదేరారు. ఆగస్టు 31 అర్ధరాత్రి వరద పోటెత్తడంతో.. అప్రమత్తమైన సీఎం చంద్రబాబు విజయవాడ కలెక్టరేట్‌నే ముఖ్యమంత్రి కార్యాలయం చేసుకుని 'ఆపరేషన్ ఫ్లడ్' ఆరంభించారు. ప్రభుత్వం అకుంఠిత దీక్షతో వరద నియంత్రణ, బాధితుల సహాయక చర్యలు చేపట్టింది. పది రోజులపాటు అప్రతిహతంగా సాగిన 'ఆపరేషన్ ఫ్లడ్'తో.. మంగళవారం నాటికి విజయవాడ కొంత తేరుకుంది. ప్రస్తుతం వరద నుంచి బయటపడిన విజయవాడలో బురదను క్లీన్ చేసి.. వ్యాధులు ప్రబలకుండా వైద్య సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. గత పది రోజులుగా విజయవాడ కలెక్టరేట్‌లోనే ఉండిపోయిన ముఖ్యమంత్రి.. మంగళవారం రాత్రి ఉండవల్లిలోని తన నివాసానికి వెళ్లారు. విజయవాడలో వరద బాధితుల కష్టాలు చూసి చలించిన సీఎం.. సహాయక చర్యలు పూర్తయ్యే వరకు కలెక్టరేట్లోనే ఉంటానని శపథం చేసిన విషయం తెలిసిందే. ఇచ్చిన మాట ప్రకారం.. వరద సహాయక చర్యల పర్యవేక్షణకు 10 రోజులు కలెక్టరేట్ ప్రాంగణంలో బస్సులోనే బస చేశారు. కలెక్టరేట్‌ని సీఎంవోగా చేసుకుని ఎప్పటికప్పుడు అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. మంత్రులు, ఉన్నతాధికారులకు డివిజన్ల వారీగా బాధ్యతలు అప్పగించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేసుకుంటూ.. లక్షలాది మందికి ఫుడ్ ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్ గంటల వ్యవధిలో పంపిణీ చేయించారు. సీఎం కాన్వాయ్ వెళ్లని శివారు ప్రాంతాలకు కూడా వరద నీటిలోనే జేసీబీపై వెళ్లి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఎప్పటికప్పుడు బాధితుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని సహాయక చర్యలను వేగవంతం చేశారు. బాధితులకు ఆహారం, తాగునీరు చేరవేసేందుకు హెలికాప్టర్లు, డ్రోన్లు వినియోగించారు. వినాయక చవితి, పెళ్లిరోజును కూడా సీఎం చంద్రబాబు కలెక్టరేట్లోనే జరుపుకొన్నారు. ఉండవల్లికి బయలుదేరుతూ.. వరద సహాయక చర్యల్లో పాల్గొన్న వారికి సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

## వాళ్లను వదిలేది లేదు!

**బోట్లు వదిలిన వాళ్లపై కఠినచర్యలు: చంద్రబాబు**

విజయవాడ (చైతన్య రథం): గత ఎన్నికల్లో తమకు ఓటమినిచ్చిన ప్రజలపై కక్ష తీర్చుకునే విధంగా వైసీపీ ప్రవర్తిస్తోందని, వరద సహాయక చర్యలపై విషం చిమ్ముతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణాలో 11.20 లక్షల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పుడు నదిలో మూడు బోట్లు వదిలి పెట్టారు. బోట్లు కౌంటర్ వెయిట్‌కు కాకుండా కాలమును ఢీకొట్టి ఉంటే ప్రమాద తీవ్రత ఊహించలేనంతగా ఉండేదని ఆందోళన వ్యక్తం చేశారు. బోట్లకు వైకాపా రంగులు ఎందుకున్నాయి? బోట్లు వదిలిన వారిని వదిలిపెట్టం. కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నేరస్థుల్ని ప్రజలముందు నిలబెడతామని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగులో మాట్లాడుతున్న నేరస్థుల ముసుగు తొలగిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తేల్చిచెప్పారు. నేరస్థుల్ని ప్రజలముందు నిలబెడతామన్నారు. నేర సామ్రాజ్య విస్తరణకు రాజకీయ ముసుగు తొడిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

చైతన్యరథం

- పక్కా ప్రణాళికతో సహాయక చర్యలు
- చంద్రబాబు విజనే.. పెద్ద రక్షణ గోడ
- టీం సీబీఎన్ సమన్వయం అత్యద్భుతం
- అహరహం శ్రమించిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- సీఎం వేగానికి పరుగులు తీసిన యంత్రాంగం
- క్రమంగా తేరుకుంటున్న విజయవాడ
- పనుల పూర్తికి డెడ్‌లైన్ పెట్టి ముఖ్యమంత్రి
- కొత్త పాఠాలు నేర్పిన బుడమేరు వరద
- భవిష్యత్ రక్షణ చర్యలకూ ఓ కేస్ స్టడీ
- ఓ పీడకలగా మిగిలిన బెజవాడ విషాదం

# దిగ్విజయం..

# 'ఆపరేషన్ ఫ్లడ్'!

## బెజవాడ @.. టెన్ డేస్.. టెన్ నైట్స్..



విజయవాడ (చైతన్య రథం): భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో 10 రోజులుపాటు సీఎం చంద్రబాబు వరద ప్రభావిత ప్రాంతాల్లో సుడిగాలి పర్యటనలు చేసి, నిర్విరామంగా సహాయక చర్యలు చేపట్టి.. లక్షలాది ప్రజలను భారీ విపత్తు నుండి కాపాడారు. విజయవాడ, గుంటూరు నగరాల్లో 37 సెం.మీల అసాధారణ వర్షపాతం నమోదైన నేపథ్యంలో ఓర్వకల్లులో పెన్షన్ల పంపిణీ పర్యటన రద్దు చేసుకొని.. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి కార్యాలయంగా మార్చుకొని.. 24/7 మంత్రులు, సిఎస్, డీజీపీ, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు సహా ఆయా శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. సహాయ, పునరావాస చర్యలపై దిశానిర్దేశం చేశారు.

చరిత్రలో ఎప్పుడూలేని విధంగా రికార్డుస్థాయిలో ప్రకాశం బ్యారేజ్‌కు 11.43 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావడం, బుడమేరుకు గండ్లు పడి విజయవాడలోని 32 వార్డుల్లో కాలనీలు నీట మునగడం బాధాకర విషయమే. కానీ సంక్షోభాన్ని సవాలుగా తీసుకొని సీఎం సమస్యకు పరిష్కారం చూపారు. తొమ్మిది రోజుల్లోనే విజయవాడను సాధారణ స్థితికి తీసుకురావడంలో సఫలీకృతమయ్యారు. సహాయక చర్యల పర్యవేక్షణకు 32 డివిజన్లకు 32మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు, 179 సచివాలయాలకు 179 మంది ఇన్‌చార్జిలను నియమించి బాధితులకు అండగా నిలిచారు.

74 ఏళ్ల వయసును లెక్క చేయకుండా స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్లు, జేసీబీల్లోనూ, కాలినడకన బురదలో పర్యటించి ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందన్న సంకేతం పంపించారు. 2014లో విశాఖపట్నంలో హుద్‌హుద్ తుఫాన్ సమయంలో అనుసరించిన ఉత్తమ విధానాలను అవలంభించి ఎప్పటికప్పుడు బాధిత ప్రజలతో స్వయంగా సమస్యలు తెలుసుకొని.. ఆ దిశగా పరిష్కారం చూపి బాధితుల్లో ఆత్మస్థయిర్యం నింపారు. 10 రోజులపాటు నిరంతరాయంగా వరద ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలందరికీ అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం, వాటర్ బాటిళ్లు, పాల ప్యాకెట్లు, బిస్కట్ ప్యాకెట్లు వంటివి మూడు పూటలా పంపిణీ చేశారు.

30 ఆగస్టున ప్రారంభమైన భారీ వర్షాలు, వరదలపై వెంటనే అప్రమత్తమైన సీఎం రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని పూర్తి సన్నద్ధం చేసి ప్రజలకు తగు సూచనలు చేస్తూ, అవసరమైన సహాయక చర్యలను చేపట్టి ప్రజలకు భరోసా కల్పించారు. పొంగే నదులు, వాగులు, వంకలవద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా కాపాడారు. భారీ వర్షాలు పడే ప్రాంతాలకు విపత్తు నిర్వహణ సంస్థ ద్వారా ప్రజల ఫోన్‌లకు మెసేజ్ అలెర్ట్ పంపించి అప్రమత్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన తక్షణ ముందస్తు చర్యలవల్ల ఆస్తి, ప్రాణ నష్టాన్ని కనిష్టస్థాయికి నివారించగలిగారు.

దురదృష్టవశాత్తు 31మంది చనిపోయినప్పటికీ.. ఆయా కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటించి అండగా నిలిచారు. సహాయ పునరావాస చర్యల నిమిత్తం జిల్లాకు రూ.3 కోట్లు విడుదలకు చేపట్టిన చర్యలు సత్ఫలితాన్నిచ్చాయి.

గన్నవరం ఎయిర్ పోర్టు నుంచి బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లోని కొల్లేరు వరకు సీఎం హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు. బుడమేరు, కొల్లేరు, ప్రకాశం బ్యారేజ్ దిగువ ప్రాంతాల్లో కృష్ణా నదీ లంక గ్రామాలను ఏరియల్ సర్వే చేసి సమస్య పునరావృతం కాకుండా వరద సమస్యలకు శాశ్వత పరిష్కారానికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రకాశం బ్యారేజీవద్ద 15 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా బ్యారేజ్ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పడం శుభ పరిణామం.

ప్రధాని నరేంద్ర మోదీతో హామీ ద్వారా రాష్ట్రానికి సాయం అందుతుందన్న భరోసాను బాధితుల్లో కల్పించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడి పదుల సంఖ్యలో పవర్ బోట్లు, డ్రోన్లు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, నేవీ సిబ్బందిని రప్పించి సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా అగ్నిమాపక వాహనాలను రప్పించి, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సహాయక చర్యలు చేపట్టి బాధితుల పక్షాన నిలిచారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా వరద ప్రాంతాలను సందర్శించి ముఖ్యమంత్రి నేతృత్వంలో అధికార యంత్రాంగం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర బృందం కూడా ముంపు ప్రాంతాల్లో పర్యటించి వరదవల్ల జరిగిన నష్టాన్ని స్వయంగా పరిశీలించింది. ఈ నేపథ్యంలో వరద నష్టంపై కేంద్రానికి రూ.6,880 కోట్లతో ప్రాథమిక నివేదిక పంపించింది రాష్ట్ర ప్రభుత్వం.

వరద ప్రభావిత ప్రాంతాల్లో హెలికాప్టర్లు, డ్రోన్ల ద్వారా బాధిత ప్రజలకు ఆహార పొట్లాలు, బిస్కట్లు, వాటర్ బాటిళ్లు, పాలు, మెడికల్ కిట్లు తదితర వస్తువులను సీఎం సరఫరా చేయించారు. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో చక్కెర, లీటర్ పామాయిల్, 2 కిలోల ఉల్లిపాయలు, 2 కిలోల బంగాళదుంపలు అందించాలని ఆదేశాలు జారీ చేసి ఉపశమన చర్యలు చేపట్టారు. కూరగాయల ధరల పెరుగుదల నియంత్రణకు చర్యలు తీసుకొని రూ.2, రూ.5, రూ.10కే బాధితులకు కూరగాయలు అందించారు. వరదల సమయంలో ప్రజలు ఏంచేయాలి, ఏం చేయకూడదన్న అంశాలపై అవగాహన కల్పించేలా 5లక్షల కరపత్రాల పంపిణీ చేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారు.

ఫుడ్ స్టాక్ పాయింట్‌గా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను వేదికగా చేసుకొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి కలెక్టర్లు, దాతలు, స్వచ్ఛంద సంస్థలు సమకూర్చిన ఆహారం, ఇతర వస్తువులను చిట్టచివరి ప్రాంతంలోని చివరి వ్యక్తి వరకు సాయం అందించేందుకు పటిష్ట చర్యలు చేపట్టారు.

వరదలు, భారీ వర్షాలవల్ల ఇళ్లలో దెబ్బతిన్న వివిధ రకాల ఎలక్ట్రానిక్ వస్తువులను, ఇతర గృహోపకరణాలను మరమ్మత్తు చేసేందుకు అర్బన్ యాప్ కంపెనీ సాయంతో ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకొని గిగ్ ఎకానమీ మరియు గ్రామస్థాయి టెక్నాలజీ బృందంతో కొత్తగా డిజిటల్ ఎంపవర్ మెంట్ సాధించాలని సీఎం వినూత్నంగా ఆలోచించి విజయవాడలో శ్రీకారం చుట్టాలని భావించారు.

డ్రోన్ల సాయంతో వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నష్టం వివరాలను అంచనా వేయడం, నిఘా ఉంచడం, ఎక్కడెక్కడ గండ్లు పడ్డాయో గుర్తించి పూడ్చడం, బాధితులకు ఆహారం సరఫరా చేయడం, ప్రభావిత ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టడం, నష్టపోయిన వివరాలకు సంబంధించిన ఫోటోతో కూడిన ఆధారాలు బీమా సంస్థకు అందించేందుకు డ్రోన్లు వినియోగించారు. 40 కిలోల బరువును మోయగల డ్రోన్‌లను తీసుకువచ్చి నిత్యావసర సరుకులు సైతం పంపిణీ చేయడం విశేషం.

ఇతర జిల్లాల నుండి వచ్చే ఫుడ్ స్టాక్‌ను ఎక్కడ స్వీకరించాలి? ఎక్కడెక్కడికి పంపించాలి? ఏయే ప్రాంతాల్లో వాటి అవసరం ఉంది? ఇంటింటికి ఎలా పంపించాలి వంటి అంశాలన్నీ రియల్ టైమ్‌లో ఆన్‌లైన్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తూ బాధిత ప్రజలకు అందించారు. ఐవీఆర్ఎస్ ద్వారా బాధితులకు అందుతున్న సహాయక చర్యలపై ప్రతిరోజూ ప్రజాభిప్రాయం స్వీకరించి సంతృప్తిస్థాయిని తెలుసుకొని తదనుగుణంగా చర్యలు చేపట్టారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకాధికారులను నియమించి, ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి నిరంతర సహాయక చర్యలను పర్యవేక్షించారు.

వరదలతో ప్రజలు తీవ్రంగా నష్టపోయిన పరిస్థితుల్లో సాయం చేసేందుకు బ్యాంకర్లు, ఇన్స్యూరెన్స్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించి దెబ్బతిన్న వాహనాలకు త్వరితగతిన బీమా ఇవ్వాలని సూచించారు. ప్రజలు కొనుగోలు చేసిన వస్తువులపై ఈఎంఐ విషయంలో బ్యాంకర్లనుంచి ఒత్తిడి చేయకుండా ఆపగలిగారు. బీమా కంపెనీలు 10 రోజుల్లో క్లెయిమ్స్ పూర్తి చేసేలా సూచించారు. బుడమేరు వరద కారణంగా వేలాది ఇళ్లు, నీట మునిగిన వాహనాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు కోల్పోయిన వారికి భరోసా కల్పించారు.

రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై రాజ్‌భవన్‌కు వెళ్లి రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి వరద పరిస్థితిని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సహాయ, పునరావాస చర్యలను ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షించడాన్ని గవర్నర్ సైతం మెచ్చుకోవడం విశేషం. భారీ వర్షాలు, బుడమేరు గండ్లను విజయవంతంగా పూడ్చి బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సీఎం చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ చర్యలను చెన్నై, సికింద్రాబాద్ నుండి వచ్చిన ఆర్మీ ఇంజనీరింగ్ విభాగం సైతం ప్రశంసించేలా శ్రమించారు.

ప్రకాశం బ్యారేజీని అనుమానాస్పదంగా 5 పడవలు వెళ్లి బలంగా ఢీకొట్టడంతో కౌంటర్ వెయిట్లు విరిగాయి. అప్రమత్తమైన ప్రభుత్వం జలవనరుల శాఖ నిపుణుడు కన్నయ్యనాయుడిని రప్పించి 15 రోజుల్లో పూర్తవుతుందనుకున్న కౌంటర్ వెయిట్ల ఏర్పాటు ప్రక్రియను కేవలం వారంలోపే చేపట్టి ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ సందర్భంగా బోటు ఘటనను సీరియస్‌గా తీసుకుని దర్యాప్తుకు ఆదేశించి అనుమానితులను అరెస్ట్ చేసింది.

భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ముంపు ప్రాంతాల్లో విద్యుత్ బిల్లుల చెల్లింపులు, బకాయిల వసూలు ఒక నెల వాయిదాకు ఆదేశించారు. అదేవిధంగా నష్టపోయిన ప్రతి ఇంటికీ నష్టపరిహారం అందించేలా ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభించి ప్రజలను ఆదుకునేందుకు సీఎం సర్వశక్తులు ఒడ్డుతున్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పాటునిస్తూ వరద బాధితులను ఆదుకునేందుకు తమవంతు సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధికి రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాలతో సహా ఎన్ఆర్ఐలు, రాజకీయ, వాణిజ్య, వ్యాపార, స్వచ్ఛంధ సంస్థలు, సినీ ప్రముఖులు, పలు కంపెనీలు, ఉద్యోగ సంఘాలు, మీడియా సంస్థలు, జర్నలిస్టు సంఘాలు, పాఠశాల విద్యార్థులు, ప్రజలు, ఇతర దాతలు పెద్దఎత్తున ముందుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున దాతలందరికీ ముఖ్యమంత్రి చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. వరద సహాయక చర్యల్లో పాలుపంచుకున్న రాష్ట్ర మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు రాష్ట్ర అధికార యంత్రాంగానికి, కేంద్ర సిబ్బంది, ఆర్మీకి, రాష్ట్ర ప్రజలకు, మీడియా సిబ్బందికి మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# ఉత్తరాంధ్రపై దృష్టిపెట్టండి

- భారీవర్షాల నేపథ్యంలో సీఎం చంద్రబాబు ఆదేశాలు
- ఆ ప్రాంత మంత్రులకు బాధ్యతలు అప్పగింత



విజయవాడ (చైతన్య రథం): ఉత్తరాంధ్రలో భారీ వర్షాలదృష్ట్యా ఆ ప్రాంత మంత్రులకు సీఎం చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. క్షేత్రస్థాయిలో తిరిగి సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు తనకు నివేదించాలని ఆదేశించారు. విజయవాడ కలెక్టరేట్‌లో సోమవారం అర్ధరాత్రి వరకూ సీఎం సమీక్ష నిర్వహించారు. విజయవాడ నగరంలో వరద సహాయక చర్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరదలపై యుద్ధం తుదిదశకు వచ్చిందని.. మంగళవారం సాయంత్రంలోపు నగరంలో సాధారణ స్థితి నెలకొనాలని ఆదేశించారు. అనంతరం ఇతర పాలనా వ్యవహారాలపై దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ముంపునకు గురైన 32 వార్డుల్లో 26 చోట్ల సాధారణ స్థితి నెలకొందని మున్సిపల్ మంత్రి నారాయణ తెలిపారు. మూడు షిఫ్టుల్లో పురపాలక సిబ్బంది పారిశుధ్య పనులు చేస్తున్నారన్నారు. 95 శాతం విద్యుత్ పునరుద్ధరణ జరిగిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇంకా నీరున్న ఆరు డివిజన్లలో మంగళవారం సాయంత్రానికి సాధారణ స్థితి వస్తే పూర్తిస్థాయిలో విద్యుత్ పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. ఆప్కో ఇతర సంస్థల నుంచి దుస్తులు తెప్పించి సర్వం కోల్పోయిన బాధితులకు పంచే ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. 2.75లక్షల మంది ముంపునకు గురైనందున వారి కష్టాలు తీర్చాలన్నారు. అర్బన్ కంపెనీ సాయంతో పాడైన అన్ని వస్తువులు బాగు చేయించటం, యాప్ వినియోగంపై ప్రజల్లో చైతన్యం పెంచటంపై మంత్రులకు చంద్రబాబు బాధ్యతలు అప్పగించారు. సహాయక చర్యల పర్యవేక్షణకు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు ఇచ్చారు.

# సామాజిక బాధ్యత తీసుకోవాల్సిన తరుణమిది



- ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు
- ఎలక్ట్రానిక్ వస్తువుల మరమ్మతులపై చర్చ

అమరావతి (చైతన్య రథం): అనూహ్య వరదలతో ప్రభావిత ప్రాంతాలు తీవ్రంగా నష్టపోయిన తరుణంలో.. ఎలక్ట్రానిక్ కంపెనీలు తమవంతుగా సామాజిక బాధ్యత తీసుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో వివిధ రకాల ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో మంగళవారం సమావేశమయ్యారు. వరదల్లో దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ వస్తువులకు రిపేర్లుచేసే అంశంపై కంపెనీల ప్రతినిధులతో సీఎం చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. వరదలతో ప్రజల ఇళ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులు తడిచి పాడైపోయాయని, కంపెనీలు సామాజిక బాధ్యతతో ఎలక్ట్రానిక్ వస్తువులు బాగు చేసేందుకు ముందుకు రావాలని చంద్రబాబు కోరారు.

అలాగే.. ఎలక్ట్రానిక్ కంపెనీల ప్రతినిధులతో స్పేర్ పార్ట్స్ డిస్కౌంట్లో అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్ కంపెనీల సేవల బృందాలు ఒకే వేదిక మీదకు వచ్చి సర్వీస్ అందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఇప్పుడు మీరు స్పందించే తీరే కస్టమర్లలో మీ బ్రాండ్ నిలబడుతుంది. కంపెనీలవారిగా హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి అదనంగా టెక్నీషియన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వారంపాటు టార్గెట్ పెట్టుకుని పని చేయాలని కంపెనీల యాజమాన్యాలను ముఖ్యమంత్రి కోరారు. ఈ క్రమంలో.. వరద ప్రాంతాల్లో ప్రత్యేక సర్వీస్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి సేవలందిస్తామని కంపెనీల ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు హామీ ఇచ్చారు.

# వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశాలు



విజయవాడ(చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ పర్యవేక్షణలో బుడమేరుకు ఏర్పడిన గండ్లను సమర్థంగా పూడ్చిన అధికారులు, కట్టను బలోపేతం చేసి సీపేజ్ లీకేజీలకూ పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేశారు. క్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మంత్రి నిమ్మల రామానాయుడి సమన్వయంతో కలిసి మంత్రి లోకేష్ పర్యవేక్షణలో ఈ పనులు విజయవంతంగా ముగిశాయి. విజయవాడ ముంపు ప్రాంతాల్లో వరద పూర్తిగా తగ్గుముఖం పట్టడంలో అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. ముంపు ప్రాంతాల్లో పేరుకుపోయిన బురదను యుద్ధప్రాతిపదికన తొలగిస్తున్నారు. ముంపు ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్య శాఖ తగిన చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి లోకేష్ ఆదేశించారు. వరద బాధితులకు అవసరమైన నిత్యావసర కిట్ల పంపిణీ ముమ్మరంగా సాగింది.

# హజ్ యాత్రకు దరఖాస్తుల గడువు పొడిగింపు

## మైనార్టీ సంక్షేమ, న్యాయ మంత్రి ఫరూక్



అమరావతి(చైతన్యరథం): హజ్ యాత్రకు దరఖాస్తు నమోదు గడువును ఈనెల 23వ తేదీ వరకు పెంచినట్లు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర హజ్ కమిటీ మొదట ఆగస్టు 13 నుంచి సెప్టెం బరు 9 వరకు దరఖాస్తుల గడువు నిర్ణయించగా ప్రస్తుతం దానిని పొడిగించినట్లు చెప్పా రు. ప్రతి యాత్రికుడి తన మెషిన్ రీడబుల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాస్‌పోర్ట్ వ్యాలిడిటీ హజ్ దరఖాస్తు ముగింపు తేదీకి ముందే జారీ చేయబడి ఉండాలని, 15-01-2026 వర కు చెల్లుబాటు అయ్యేలా ఉండాలని సూచించారు. వయో పరిమితి లేదని, అయితే శిశువుల ప్రయాణం ఉచితం కాదన్నారు. పూర్తి విమాన చార్జీలో 10 శాతం వసూలు చేయ బడుతుం దని పేర్కొన్నారు. రెండేళ్ల కంటే ఎక్కువ వయసున్న దరఖాస్తుదారుకు వయోజన యాత్రికు డిగా చార్జీ విధించడం జరుగుతుందన్నారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ద్వారా హజ్‌కు అర్హత జీవితకాలంలో ఒక్కసారి మాత్రమే ఉంటుందని తెలిపారు. మొహర్రం లేకుండా కేటగిరీలో 45 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయసు గల స్త్రీలు 4 లేదా అంతకంటే ఎక్కువ మంది మహిళల సమూహాలలో ప్రయాణించడానికి నిబంధనల ప్రకారం అనుమతించబడతారని తెలిపారు. హజ్-2025కు ఎంపికైన హజ్ యాత్రికులు మెడికల్ స్క్రీనింగ్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. యాత్రి కులు ఎంబార్కేషన్ పాయింట్‌కు రెండు ప్రాధాన్యతలు ఇవ్వాలని, యాత్రికుల బస వ్యవధి 40-45 రోజుల వరకు ఉండవచ్చునని వివరించారు. హజ్ యాత్ర -2025లో ఒక యూనిట్‌కు కనీసం ఒకరు, గరిష్ఠంగా ఐదుగురు పెద్దలు, ఇద్దరు శిశువులు ఉండవ చ్చని సూచించారు. హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2024 నుంచి ప్రత్యేక 'హజ్ సువిధ' యాప్‌ను ప్రారం భించిందని తెలిపారు. హజ్ కమిటీ సైట్ డబ్ల్యుడ బ్ల్యుడబ్ల్యు. హజ్‌కమిటీ. జీవోవీ.ఇన్‌లో ఆన్‌లైన్ దరఖాస్తులు, రాష్ట్ర హజ్ కమిటీ ద్వారా వ్యక్తిగతంగా లేదా టోల్‌ఫ్రీ నెం.1800-4257873, 0866-2471786 లేదా మెయిల్: ఏపీహజ్ కమిటీ.జీమెయిల్ లో వివరాలు పొందవచ్చునని తెలిపారు.

# వరద నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక

- నిర్మలా సీతారామన్‌తో పయ్యావుల భేటీ
- బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ/అమరావతి(చైతన్యరథం): కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో మంగళవారం ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర అధికారులు సుమారు 20 నిమి షాలు భేటీ అయ్యారు. విజయ వాడతో పాటు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వరదల వల్ల సం భవించిన నష్టంపై సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రాథమిక నివేదిక కాపీని అందజే శారు. అంతకుముందు పయ్యావుల కేశవ్, రాష్ట్ర అధికారులతో చంద్రబాబు జూమ్ కాన్ఫ రెన్స్‌లో నిర్వహించి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై మార్గనిర్దేశనం చేశారు. కాగా వరదలు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ప్రభావం చూపినట్లు పయ్యావుల భేటీ సందర్భంగా నిర్మలా సీతారామన్‌కు వివరించారు. పట్టణ ప్రాంతాల్లో నష్ట తీవ్రత ఎక్కువగా ఉందని,చిన్న మధ్య తరగతి ప్రజానీకంపై తీవ్ర ప్రభావం చూపినట్లు తెలి పారు. చిన్న, మధ్య తరహా వ్యాపారాలు, వృత్తి పర మైన వ్యాపారులకు నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్రంలోని బ్యాంకర్లతో భేటీ అయ్యారని, వరదల ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు,బాధితులకు చేయూత ఇచ్చేందుకు సహకారాన్ని ఇవ్వాలని కోరినట్లు వివరిం చారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల చెల్లింపులు వాయిదా వేయాలని, వడ్డీలు తగ్గించేందుకు కేంద్రం చర్యలు తీసుకోవాలని సీఎం తరఫున విజ్ఞప్తి చేశారు. వారిని ఆదుకోవడానికి కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుంటే మంచిదో చంద్రబాబు చెప్పిన విషయాల ను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తుది నివేదిక కూడా త్వరగా ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలని ఈ సంద ర్భంగా నిర్మలా సీతారామన్ సూచించారు. ప్రస్తుతం ఒక కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటిస్తోందని, అవసరాన్ని బట్టి మరో బృందం కూడా రాష్ట్రానికి వస్తుందని తెలిపారు. చంద్రబాబు చెప్పిన విషయాలు, రాష్ట్ర ప్రభుత్వ నివేదికపై కేంద్ర ఆర్థిక మంత్రి సానుకూలంగా స్పం దించినట్లు పయ్యావుల భేటీ అనంతరం మీడియాకు వెల్లడించారు.



# వరద బాధితులకు తోడుగా మేము..

## మంత్రి లోకేష్‌ను కలిసి విరాళాలు అందజేసిన దాతలు










విజయవాడ(చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు సాయం చేసేందుకు పలువురు దాతలు ముందుకు వస్తున్నారు. విజయవాడలో మంత్రి లోకేష్‌ను మంగళవారం కలిసి పలువురు విరాళాలు అందజేశారు. రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర




అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబుతో కలిసి పుంగనూరు పట్టణంలోని విజయవాణి ప్రింటర్స్ అధినేత మహేష్ వరద బాధితులను ఆదుకునేందుకు 25 లక్షల చెక్కును మంత్రి నారా లోకేష్‌కి అందించారు. వీరితో పాటు చౌడేపల్లి మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, టీడీపీ నేతలు పాల్గొన్నారు. విజయవాడకు చెందిన సీవెల్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ఎమ్.వీరసత్య రూ.10 లక్షలు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఇతర టీడీపీ నేతలు కలిసి రూ.4,59,867, విజయవాడకు చెందిన వీరమాచినేని పవన్ రూ.3,66,666, విజయవాడకు చెందిన వికాస్ విద్యావనమ్ యజమాని ఎస్ఆర్ పరిమి రూ.2,50,000, ఏపీఎస్‌పీసీఎస్ ల్యాబ్ టెక్నీషియన్స్ అండ్ ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్-124) ప్రతినిధులు రూ.లక్ష, రాయచోటి నియోజకవర్గానికి చెందిన శ్రీనాథ్ ఫంక్షన్ హాల్ యజమాని జి.శ్రీనాథ్ రూ.లక్ష, కడపకు చెందిన ఎస్.ఏ ప్రతాప్ రూ.55 వేలు, కడపకు చెందిన ఎస్.సాయి వర్ష రూ.50 వేలు, సత్తెనపల్లికి చెందిన చౌటా వాసవి రూ.25 వేలు అందజేశారు. వరద బాధితులను ఆదుకునేందుకు విరాళాలు అందజేసిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐఏఎస్ అధికారుల ఒక రోజు వేతనం విరాళం



విజయవాడ(చైతన్యరథం) : విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏపీ ఐఏఎస్ అధికారులు తమ ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందించారు. విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి విరాళానికి సంబంధించిన సమ్మతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఏఎస్ అధికారులు ఆర్.పి. సిసోడియా, బుడితి రాజశేఖర్, సాయి ప్రసాద్, కృష్ణబాబు, విజయానంద్, వీరపాండ్యన్, సృజన, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధికి రాజధాని రైతులు రూ.3.31 లక్షల విరాళం

**- మంత్రి సవిత చేతుల మీదుగా అందజేత**



విజయవాడ(చైతన్యరథం) : వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్ సవిత చేతుల మీదుగా రూ.3.31 లక్షలను రాజధాని అమరావతిలోని 29గ్రామాల రైతులు అందజేశారు. మంగళవారం కలెక్టరేట్‌లో సీఎం చంద్రబాబును కలిసి మంత్రి సవిత చేతుల రూ.3.31లక్షల చెక్‌ను అందజేశారు. రైతులను సీఎం చంద్రబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో రైతులు చిట్టిబాబు, శ్రీధర్, రవి, అనిల్, శ్రీనివాస్ సహా 29 గ్రామాలకు చెందిన కొంతమంది రైతులు పాల్గొన్నారు.

## లక్షల మంది జలసమాధికి

# జగన్ కుట్ర

- పథకం ప్రకారమే బ్యారేజీపైకి బోట్లు
- ప్లాన్ జగన్‌ది.. అమలు చేసింది తలశిల, నందిగం
- కుట్రలు కప్పిపెట్టుకునేందుకే ప్రభుత్వంపై విషప్రచారం
- వైసీపీపై మండిపడ్డ మంత్రి లోకేష్



అమరావతి(చైతన్యరథం): విజయవాడ వరద ముంపుకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమంటూ వైసీపీ విషప్రచారం చేస్తోందంటూ మంత్రి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నేతల కుట్రలు ప్రజలకు తెలియనివ్వకుండా ఉండేందుకు ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. లక్షలాది మంది జలసమాధి అయ్యేలా సైకో జగన్ పన్నిన కుట్ర బట్టబయలైందన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో లోకేష్ పోస్ట్ చేశారు.

గతంలో అధికారంఅందతో సైకో జగన్ తన ఇసుక మాఫియా కోసం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయేలా చేసి, 50మందిని బలి తీసుకున్నారు. అలాగే ఐదుఊళ్లను ఆనవాలు లేకుండా చేశారు. ప్రస్తుత వరదల సమయంలో విజయవాడతోపాటు పదుల సంఖ్యలో లంక గ్రామాలు నామరూపాలు లేకుండా చేసి లక్షలాది మంది జలసమాధి అయ్యేలా జగన్ పన్నిన కుట్ర బట్టబయలయింది. ప్రకాశం బ్యారేజీని ఇనుప పడవలతో కూల్చేయాలనే కుట్రకు ప్లాన్ చేసింది సైకో జగన్ అయితే, దానిని అమలు చేసింది వైసీపీ నేతలు ఎమ్మెల్సీ తలశిల రఘురాం, మాజీ ఎంపీ నందిగం సురేష్ అని పేర్కొన్నారు. తమ కుట్రలు బయటపడకుండా వరద ముంపునకు ప్రభుత్వమే కారణమంటూ సైకో జగన్ ముఠా విషప్రచారం చేస్తుందన్నారు.

ఇక, ప్రకాశం బ్యారేజీ గేట్లను పడవలు ఢీకొట్టడం వెనక కుట్ర కోణం ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలిన సంగతి తెలిసిందే. ఈ పడవలు ఢీకొని బ్యారేజీ దెబ్బతింటే , ప్రభుత్వాన్ని బద్నాం చేయవచ్చుననే అజెండాతోనే వైసీపీ నేతలు అనుచరుల ద్వారా ఘటనకు పాల్పడి ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

చైతన్యరథం

## ముంపు బాధితులకు
## విద్యుత్ ఉద్యోగుల సాయం రూ.10.61 కోట్లు

**- ఒకరోజు వేతనం విరాళంగా సీఎం చంద్రబాబుకు అందజేత**




విజయవాడ(చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు విద్యుత్ ఉద్యోగులు ఒక రోజు మూల వేతనం రూ.10.61 కోట్లు విరాళంగా ఇచ్చారు. విద్యుత్ ఉద్యోగుల ఒకరోజు మూల వేతనం మొత్తం రూ. 10,61,18,614 సీఎం సహాయ నిధికి అందజేస్తూ మంగళ వారం సమ్మతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎన్టీఆర్ కలెక్టరేట్లో మాట్లాడుతూ గత పది రోజులుగా విజయవాడ నగరంలో వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో వ్యవహరించి బాధితులకు అండగా నిలబడి పెద్దఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా కాపాడారన్నారు. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ముఖ్యమంత్రి ప్రజలకు సేవలు అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పనిచేస్తూ సేవలు అందిస్తున్నారు. 3-4 లక్షల విద్యుత్ కనెక్షన్ల పునరుద్ధరణ పనులు పూర్తయ్యాయి. విద్యుత్ ఉద్యోగులు ఒకరోజు జీతం 10 కోట్ల 61 లక్షల 18 వేల 694 రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడం మంచి పరిణామం. వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి అందిస్తున్న సేవలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది.

ఏపీ విద్యుత్ జేఏసీ చైర్మన్ సాన కృష్ణయ్య మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో సహకరిస్తున్నారన్నారు. విభజన సమయంలో కూడా విద్యుత్ ఉద్యోగులకు ముఖ్యమంత్రి సహకారం మరువలేనిది. ఇలాంటి విపత్కర పరిస్థితులలో ఉద్యోగులు ప్రభుత్వానికి అండగా నిలబడాలన్నారు.

## ఎక్సైజ్ శాఖ ఉద్యోగుల విరాళం రూ.2.70 కోట్లు

**- సీఎం చంద్రబాబుకు చెక్కు అందజేత**



విజయవాడ(చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు భారీ విరాళం ప్రకటించారు. మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో ఎక్సైజ్ శాఖ కమిషనర్ నిశాంత్ కుమార్ విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మంగళవారం కలిసి రూ.2.70 కోట్ల చెక్కును అందించారు. బాధితులకు తోడుగా నిలవడంలో తమ వంతు బాధ్యతగా ఒక్క రోజు వేతనాన్ని విరాళంగా ప్రకటించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాష్టీరావు, ఏపీ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ అధ్యక్షులు బి.నరసింహులు, ఏపీ కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ అసోసియేషన్ అధ్యక్షులు కోటయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబుకు లక్ష రూపాయల చెక్ అందజేసిన సన్నకారు రైతు



విజయవాడ (చైతన్యరథం): కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామానికి చెందిన సన్నకారు రైతు కసుకుర్తి రాధాకృష్ణమూర్తి 85 సంవత్సరాల వయసులో తన కొచ్చిన కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ దాచుకున్న సొమ్మును ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేర కు స్పందించి వరదబాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధి (సి.ఎం.ఆర్.ఎఫ్)కి అందజేశారు. మంగళ వారం ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని కలెక్టర్ కార్యా లయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి లక్ష రూపాయల చెక్ అందించారు. కార్యక్రమంలో గ్రామ పి.ఏ.సి.ఎస్ మాజీ అధ్యక్షులు తుమ్మల ధశరధరామయ్య,ఎన్.ఆర్.ఐ తుమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా సర్వేపల్లి కంపెనీలు

**- రూ.2.97 కోట్ల విరాళం అందజేత**

విజయవాడ(చైతన్యరథం): విజయవాడ వరదబాధితులకు నెల్లూరు జిల్లా సర్వేపల్లిలోని కంపెనీలు రూ.2.97 కోట్ల విరాళం అందించాయి. ఆయా కంపెనీల ప్రతినిధులు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విరాళం చెక్కులు అందజేశారు. జెమిన్ ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.2 కోట్లు చెక్ అందించారు. సెంబ్ కార్ప్(ఎస్ఈఐఎల్ ఎనర్జీ) కంపెనీ రూ.50 లక్షలు అందజేసింది. మిగిలిన అన్ని కంపెనీలు కలిపి సీఎం రిలీఫ్ ఫండ్‌కు మరో రూ.47 లక్షలు అందజేశాయి. విరాళం అందించిన దాతలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలియజేశారు.

అనంతరం సోమిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ప్రజల బాధలు, సీఎం చంద్రబాబు నాయుడు పడుతున్న కష్టం చూసి చలించి ముందుకొచ్చి సాయమందించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. వరదలతో రాష్ట్రంలో భారీ నష్టం సంభవించింది... అన్ని వర్గాల ప్రజలు బాధితులుగా మిగిలారు. ఇలాంటి సందర్భంలో బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం శుభపరిణామం. ఇలాంటి విపత్తు గతంలో ఎప్పుడూ సంభవించలేదు..రూ.6800 కోట్లకు పైగా నష్టం సంభవించింది. కేంద్ర ప్రభుత్వం కూడా ఉదారంగా నిధులిచ్చి ఆదుకుంటుందని ఆశిస్తున్నాం. దేశ నలుమూలల నుంచి దాతలు ముందుకొచ్చి బాధితులకు అండగా నిలవాలని కోరారు.

కాగా గన్నవరం విమానాశ్రయంలో దిగే సమయంలో ఏరియల్ వ్యూలో చూసినప్పుడు వరద మిగిల్చిన నష్టం చాలా బాధ కలిగించదని జెమిని ఎడిబుల్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి చంద్రశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి పిలుపు, సర్వేపల్లి ఎమ్మెల్యేసోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోరిక మేరకు మాకు చేతనైన సాయం చేస్తున్నాం..ఈ విపత్కర పరిస్థితుల్లో ఎంత సాయం చేసినా తక్కువేనన్నారు.














## దాతలు ముందుకు రావడం అభినందనీయం

- రాష్ట్ర మంత్రి టీజీ భరత్ ప్రశంస
- సీఎం రిలీఫ్ ఫండ్‌కు అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ రూ. 25 లక్షలు విరాళం



అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ అన్నారు. అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కంపెనీ వరద బాధితులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షలు అందించింది. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో కంపెనీ ప్రతినిధులు మంగళవారం మంత్రి భరత్‌ను కలిసి రూ.25 లక్షల చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా కృషి చేస్తోందని చెప్పారు. ప్రజలను వరద కష్టాల నుండి బయటకు తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారని తెలిపారు. రూ.25 లక్షలు అందించిన అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కంపెనీ యాజమాన్యాన్ని మంత్రి భరత్ అభినందించారు.

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన జెఆర్ సిల్క్ శారీస్ యజమాని జింకా రామాంజనేయులు మంగళవారం విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కలిసి వరద సాయం కోసం రూ.15 లక్షల చెక్కును అందజేశారు.**



# వరద బాధితుల కోసం వెల్లువెత్తుతున్న విరాళాలు

## సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందించిన దాతలు

విజయవాడ (చైతన్యరథం): వరద బాధితులకు సాయం అందించేందుకు దాతలు పెద్ద ఎత్తున స్పందిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేసి దాతృత్వం చాటుకుంటున్నారు. వ్యాపార ప్రముఖులు, పార్టీ నేతలతో పాటు సామాన్యులు సైతం విరాళాలు అందించేందుకు ముందుకొస్తున్నారు. వీరికి సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం విరాళాలు అందించిన వారిలో....

1. ఏపీ విద్యుత్ ఇంజనీర్ల అసోసియేషన్ అండ్ విద్యుత్ ఉద్యోగుల ఐకాస రూ.10 కోట్ల 61 లక్షల 18 వేల 694లు.
2. కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ.3 కోట్లు విరాళం(కియా ఇండియా సీఈఓ. కబ్ డాంగ్ లీ, ప్రతినిధులు సీఎంను కలిసి చెక్కు అందజేశారు)
3. నారాయణ విద్యాసంస్థల నుండి రూ.2.50కోట్లు (ఆ సంస్థ ప్రతినిధులు పి.సింధూర, పి.శరణి, పునీత్, ప్రేమ్ సాయి సీఎంను కలిసి చెక్కు అందించారు.)
4. సౌత్ కొరియాకు చెందిన ఎల్.జీ.కంపెనీ గ్లోబల్ కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ పాల్ కౌన్ రూ.2 కోట్లు(సీఎంను కలిసి చెక్కు అందజేశారు)
5. దేవీ సీ ఫుడ్స్ తరపున పొట్రు బ్రహ్మానందం, రమాదేవి రూ.2 కోట్లు
6. అవంతి ఫీడ్స్ నుండి అల్లూరి ఇంద్రకుమార్, అల్లూరి నిఖిలేష్ రూ.2 కోట్లు.
7. అక్షయ్ చౌదరి, జెమిని ఇడిబుల్ అండ్ ఫాట్స్ ఇండియా లిమిటెడ్ కాకినాడ అండ్ కృష్ణపట్నం రూ.2 కోట్లు
8. ప్రొహిబిజన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్ మెంట్, ఏపీఎస్.బీ.సీ.ఎల్ రూ.1 కోటి74లక్షల 82వేలు
9. ఎర్నేని లక్ష్మీ ప్రసాద్, ఎకోరెన్ ఎనర్జీ ఎండీ రూ.1 కోటి
10. వీసీ.జనార్ధన్ రావు రూ.1 కోటి
11. మన్నా తిరుమలరావు రూ.50 లక్షల (తిరుమల కాలేజీస్ ఛైర్మన్)
12. SEIL ఎనర్జీ ఇండియా లిమిటెడ్ రూ.50 లక్షలు
13. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ రూ.25 లక్షలు
14. విష్ణు కెమికల్స్ లిమిటెడ్ అధినేత కృష్ణమూర్తి రూ.25 లక్షలు
15. రేస్ పవర్ ఇన్ఫ్రా లిమిటెడ్ డైరెక్టర్ సంజయ్ గరుడపల్లి రూ.25 లక్షలు.
16. అపర్ణ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్ రూ.25 లక్షలు.
17. జింకా రామాంజనేయులు రూ.15 లక్షలు
18. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టీడీ.జనార్ధన్ రూ.10 లక్షలు
19. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు రూ.10 లక్షలు
20. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి రూ.10లక్షలు
21. జస్టిస్ ఎన్వీ రమణ రూ.10 లక్షలు
22. సరస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.10 లక్షలు
23. విజయవాడ హెూల్ సేల్ కమర్షియల్ కాంప్లెక్స్ మెంబర్స్ వెల్ఫేర్ సొసైటీ రూ.10 లక్షలు
24. గాంధీ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ విజయవాడ రూ.10 లక్షలు
25. డీ.వీ.ఇన్ ఫ్రా అండ్ ప్రాజెక్ట్స్ రూ.10 లక్షలు
26. గన్నమనేని మురళీకృష్ణ రూ.10 లక్షలు
27. పొట్లూరి జనార్ధన్ మూర్తి రూ.10 లక్షలు
28. కోమటి జయరాం,కోమటి కల్పన రూ.10లక్షలు
29. వి.వెంకటేశ్వరరావు రూ.10 లక్షలు
30. వేమూరు నియోజకవర్గం, గోవాద గ్రామస్తులు రూ.6 లక్షలు.
31. హిందుస్థాన్ ఫైర్అండ్ సేఫ్టీ నుండి రూ.5లక్షలు
32. పి.కృష్ణ చైతన్యారెడ్డి రూ.5 లక్షలు
33. బెజవాడ జ్యూయలరీ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ రూ.5 లక్షలు
34. డాక్టర్ పి.రామచంద్రారావు, సుబ్బారావు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.5 లక్షలు
35. కృష్ణసాయి ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు
36. శ్రీ శ్రీనివాసా గ్రానైట్స్ రూ.5 లక్షలు
37. లక్ష్మీ గ్రానైట్స్ రూ.5 లక్షలు
38. మారం వెంకటరెడ్డి గ్రానైట్స్ రూ.5 లక్షలు
39. బీవీఎల్ రాక్స్ అండ్ మినరల్స్ రూ.2 లక్షలు
40. సంతోషిమాతా ఆయిల్స్ అండ్ ఫాట్స్ లిమిటెడ్ రూ.5 లక్షలు
41. ఓ.పీ.గొయాంకా రూ.5 లక్షలు
42. లోహియా ఇడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.5 లక్షలు
43. సాయి స్టోన్స్ రూ.5 లక్షలు
44. ఎస్.ఆర్.కన్స్ట్రక్షన్ కంపెనీ రూ.5 లక్షలు
45. కె.రాధాకృష్ణ రూ.4 లక్షల 40 వేలు.
46. కృత్తివెన్ను మండలం టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు రూ.3 లక్షల 64 వేల 720
47. హనుమాన్ ఎక్స్ పోర్ట్స్ రూ.3 లక్షలు
48.ూహీూ ఓల్వో ప్రైవేట్ లిమిటెడ్ రూ.3 లక్షలు
49 అమూల్య మినరల్స్ రూ.3 లక్షలు
50. ఇంపీరియల్ గ్రానైట్స్ రూ.3లక్షలు
51. వింటర్ గ్రానైట్స్ రూ.1లక్ష
53. ఐ.విద్యాసాగర్ రావు రూ.3 లక్షలు
53. సత్యకృష్ణ గ్రానైట్స్ రూ.3 లక్షలు
54. మేఘన మెడికల్స్ రూ.2 లక్షల 50 వేలు
55. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు రూ.2 లక్షలు
56. డి.శ్రీకాంత్ రూ.2 లక్షలు
57. శ్రీతేలప్రోలు బాపనయ్య విద్యా ధర్మనిధి ట్రస్ట్ రూ.2 లక్షలు
58. ఎస్ఎస్ఎస్ఆర్ పవర్ ప్రైవేట్‌లిమిటెడ్ రూ.2 లక్షలు
59. టీడీపీ నేత కనకపర్తి శ్రీనివాసరావు రూ.2లక్షలు
60. ఎమ్మెల్యే బందారు శ్రావణిశ్రీ రూ.1లక్షా50 వేలు (ఒక నెల వేతనం)
61. వేములపల్లి శ్రీనివాసరావు రూ.1 లక్షా 50 వేలు
62. అర్నా స్టోన్స్ రూ.1 లక్ష
63. కె.ఎస్.ఆర్ గ్రానైట్స్ రూ.1 లక్ష
64. వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ సొసైటీ రూ.1 లక్ష
65. సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రూ.1 లక్ష
66. యార్లగడ్డ దమయంతి రూ.1 లక్ష(పెన్షన్ డబ్బులు, దాచుకున్న సొమ్ము)
67. సుశీల్ జి ప్యాకేజింగ్ ఇండస్ట్రీస్ రూ.1 లక్ష
68. సుశీల్ ప్లాస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1 లక్ష
69. ఎస్సార్ ప్యాకేజింగ్ రూ.1 లక్ష
70. డి.వీరారెడ్డి రూ.1 లక్ష
71. ఫైర్ సేఫ్టీ ఎక్విప్మెంట్స్ సప్లైర్స్ అండ్ ఇంటిగ్రేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.1 లక్ష
72. కాజా నాగేశ్వరరావు రూ.1 లక్ష
73. పి.వెంకటేశ్వరరాజు రూ.1 లక్ష (ఉండి)
74. కె.జవహర్ లాల్ నెహ్రూ రూ.1 లక్ష
75. కె.సుశీల రూ.1 లక్ష
76. కొడాలి వీర కుమార్ రూ.1 లక్ష
77. పాసాల వెంకటాచలం రూ.90 వేలు
78. తిరుమల శెట్టి చంద్రమౌళి రూ.30 వేలు
79. మామిడిశెట్టి గోవిందరావు రూ.25 వేలు
80. బి.రామ్మోహన్ రావు రూ.25 వేలు
81. వై.అజిత రూ.25 వేలు
82. విప్రో ఫైర్ అండ్ సేఫ్టీ రూ.10 వేలు
83. సీజేఆర్ఎల్ ఫైర్అండ్ సేఫ్టీ సర్వీసెస్ రూ.10 వేలు.
84. ఇస్కాన్ యుఎస్ఎ వారి సౌజన్యంతో ప్రొటీన్ ఫుడ్ ఐటెమ్స్ 10 వేల కిట్లు అందజేశారు.


కియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి రూ.3 కోట్లు విరాళం


నారాయణ విద్యా సంస్థల నుండి రూ.2.50 కోట్లు విరాళం


సౌత్ కొరియాకు చెందిన ఎల్.జీ.కంపెనీ గ్లోబల్ కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ పాల్ కౌన్ రూ.2 కోట్లు విరాళం అందించారు


అవంతి ఫీడ్స్ నుండి అల్లూరి ఇంద్రకుమార్, అల్లూరి నిఖిలేష్ రూ.2 కోట్లు


దేవీ సీ ఫుడ్స్ తరపున పొట్రు బ్రహ్మానందం, రమాదేవి రూ.2 కోట్లు విరాళం


ఎర్నేని లక్ష్మీ ప్రసాద్, ఎకోరెన్ ఎనర్జీ ఎండీ రూ.1 కోటి విరాళం


ఇస్కాన్ యుఎస్ఎ వారి సౌజన్యంతో ప్రొటీన్ ఫుడ్ ఐటెమ్స్ 10 వేల కిట్లు


మన్నా తిరుమలరావు రూ.50 లక్షలు (తిరుమల కాలేజీస్ ఛైర్మన్)

# వరద బాధితుల కోసం వెల్లువెత్తుతున్న విరాళాలు

## సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందించిన దాతలు







విష్ణు కెమికల్స్ లిమిటెడ్ అధినేత కృష్ణమూర్తి రూ.25 లక్షలు







ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ రూ.25 లక్షలు







గాంధీ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ విజయవాడ రూ.10 లక్షలు







ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి రూ.10 లక్షలు







టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ టీడీ.జనార్ధన్ రూ.10 లక్షలు





ఎమ్మెల్యే ఎమ్. ఎస్. రాజు రూ.2 లక్షలు



ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ రూ.1.5 లక్షలు, ఒక నెల వేతనం విరాళం




వేమూరు నియోజకవర్గం, గోవాడ గ్రామస్తులు రూ.6 లక్షలు

# వరద బాధితుల కోసం వెల్లువెత్తుతున్న విరాళాలు

## సీఎం చంద్రబాబును కలిసి చెక్కులు అందించిన దాతలు




















# నాయకుడంటే చంద్రన్నే!

విపత్కర పరిస్థితుల్లో సమర్థ నిర్ణయాలతో ప్రజలను ముందుకు నడపగలవాడే నాయకుడు. నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని.. విపత్కర పరిస్థితులు ఎదురైన ప్రతిసారీ -నేనున్నాంటూ ప్రజలకు ధైర్యంచెప్పి ముందుకు నడిపించే నాయకుడిగా.. బుడమేరు వరదల సమయంలో మరోసారి నిరూపించుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు. భారీ వరదల్లో చిక్కుకుని విలవిల్లాడిన విజయవాడను ఒడ్డుకు చేర్చడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సాహసం.. ఆయన సమర్థ రాజకీయ నాయకత్వానికి గీటురాయి.

విజయవాడను భారీ వరదలు ముంచెత్తాయి. అనుకోని విపత్తు నగరాన్ని పూర్తిగా జలదిగ్బంధంలోకి నెట్టింది. అంతకంతకూ పెరుగుతున్న వరదను చూసి ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రధానంగా బుడమేరు వాగు పొంగిపొర్లడంతో నగరంలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. ఈ విపత్కర పరిస్థితుల్లో వరదకు ఎదురు నిలబడి.. ప్రజలకు రక్షణ కల్పించి ధైర్యం చెప్పిన నేతగా సీఎం చంద్రబాబు ప్రజా హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. నగర ప్రజలకు మనోబలమిస్తూనే.. వరద సహాయ చర్యలు చేపట్టి.. పరిస్థితులను చక్కదిద్దేందుకు చంద్రబాబు సలిపిన నిరంతర కృషి మాటల్లో చెప్పలేనిదే.



### తొమ్మిది రోజులుగా వరద బాధితుల మధ్యే..

సాధారణంగా ఏ ముఖ్యమంత్రి అయినా.. విపత్తుల తర్వాత ఏరియల్ సర్వే చేసి బాధితులను పరామర్శించడం పరిపాటి. కానీ చంద్రబాబు దీనికి భిన్నం. హుద్‌హుద్ తుఫాను సమయంలోనూ పరిస్థితిని చక్కదిద్దేవరకూ క్షేత్రస్థాయిలో ఉండి.. విశాఖ నగరాన్ని సాధారణ స్థితికి తెచ్చినపుడు.. ఆ సాహసానికి ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయి. ఇప్పుడూ అదే పంథాను అనుసరించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. విజయవాడ వరద సమయంలోనూ.. తొమ్మిదిరోజుల పాటు క్షేత్రస్థాయిలోనే ఉన్నారు. అనుక్షణం వరద బాధితుల మధ్యే గడిపి.. పీకల్లోతు కష్టంలోవున్న ప్రజలకు ధైర్యం చెబుతూ ముందుకు నడిపించారు. ముఖ్యమంత్రి హోదాను.. వయసును పక్కనపెట్టి వరదకు ఎదురు నిలిచారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూనే.. యంత్రాంగంతో సమీక్షిస్తూ సహాయక చర్యలను ముమ్మరం చేశారు. ప్రజలకు నేరుగా సేవలందించడానికి పది రోజులపాటు విజయవాడ కలెక్టరేట్‌నే ముఖ్యమంత్రి క్యాంపు ఆఫీసుగా మార్చుకుని.. సర్వశక్తులు ఒడ్డారు. నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో పడవల్లో తిరుగుతూ, ప్రొక్లెయిన్లపై ప్రయాణిస్తూ.. ప్రజల కష్టాలను తెలుసుకుని తక్షణ చర్యలు తీసుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమైంది. అందుకే.. చంద్రబాబు ప్రజా హృదయాలపై బలమైన ముద్ర వేయగలిగారు.

### కేంద్రం సహాయం తీసుకున్న విధానం

వెల్లువెత్తిన బుడమేరు వరద విజయవాడపై విరుచుకు పడిందన్న సమాచారం తెలిసిన వెంటనే.. క్షణం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగిన చంద్రబాబు.. విపత్కర పరిస్థితిని ఎదుర్కోడానికి కేంద్రం సహాయం తీసుకోవడంలోనూ కృతకృత్యులయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో చర్చించి, ఎన్డీఆర్ఎఫ్, మిలటరీ ఇంజనీరింగ్ బృందాలను రాష్ట్రానికి రప్పించడంలో చంద్రబాబు సుదీర్ఘ అనుభవానికి నిలువెత్తు నిదర్శనం. ఆగమేఘాల మీద ఆరు హెలికాప్టర్లు, పవర్ బోట్లను వరద ప్రాంతాలకు తేగలిగారు. కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం తరపున సాహసోపేత నిర్ణయాలతో చేపట్టిన సహాయక చర్యల వల్లే ప్రజలకు తక్షణ సాయం అందించగలిగారు. భారీ ప్రాణనష్టం ముప్పునుంచి రాష్ట్రాన్ని ఒడ్డుకు చేర్చగలిగారు.

### విలయాన్ని ఎదుర్కొన్న విజయవాడ

విజయవాడలోని ప్రధాన ప్రాంతాలు జలమయం కావడంతో ప్రజలకు ఆహార సరఫరా అత్యంత కష్టతరమైనదిగా మారింది. టెక్నాలజీని ఔపోసన పట్టిన చంద్రబాబు.. వరద సహాయక చర్యలకు సాంకేతికతను అనుసంధానించి బాధితులకు తక్షణం సాయం అందించారు. అధికార యంత్రాంగంతో అనుక్షణం సమీక్షలు నిర్వహిస్తూనే.. సహాయక చర్యలపై మార్గనిర్దేశం చేస్తూ.. ఆకలి బాధల నుంచి వరద బాధితులకు విముక్తి కలిగించారు. చరిత్రలో తొలిసారిగా డ్రోన్ల సాయంతో బాధితులకు ఆహారం మరియు నిత్యావసరాలను సరఫరా చేయడంవంటి వినూత్న చర్యలతో.. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రభుత్వాలు ఎలా స్పందించవచ్చో చేసి చూపించారు.

### పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ సహాయక చర్యలేకాకుండా, వరదల కారణంగా ఏర్పడిన పారిశుద్ధ్య సమస్యలను ఎదుర్కొనడంలోనూ ముఖ్యమంత్రి అనుసరణీయ విధానం అద్భుత ఫలితాలే ఇచ్చింది. వరద తగ్గిన వెంటనే ఫైర్ ఇంజన్ల సాయంతో రోడ్లపై పేరుకున్న బురదను శుభ్రపర్చడం, కాల్వల్లో పేరుకున్న చెత్తను తొలగించడం, వ్యాధులు ప్రబలకుండా డ్రోన్ల సాయంతో బ్లీచింగ్ చల్లడంవంటి ఆధునిక ప్రక్రియ.. పనులను సులువు చేసే అంశమే.

### వైద్య శిబిరాలు మరియు ఆరోగ్య సంరక్షణ

విపత్తు తరువాత ఎదుర్కోవాల్సిన యుద్ధంపైనా ముఖ్యమంత్రి చంద్రబాబు అవిరళ కృషినే సాగించారు. ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. నిరాశ్రయులకు, బాధితులకు అవసరమైన వైద్యసేవలను అందించేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ఉచితంగా మందులు, సేవలు అందించారు.

### ప్రజల ఆదరణ

విజయవాడ వరద సహాయ కార్యక్రమాలలో ప్రభుత్వం స్పందించిన తీరుకి ప్రజల నుంచి చంద్రబాబు నాయుడు ప్రశంసలు అందుకున్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో ఉండి సహాయక చర్యలను పర్యవేక్షించడం, బాధితులనుంచి వివరాలు తెలుసుకోవడం, నిత్యావసరాల పంపిణీ.. ఇవన్నీ ప్రభుత్వంపై ప్రజలకి అపార నమ్మకాన్ని కలిగించాయి. ముఖ్యమంత్రి చందబాబు పిలుపు మేరకు దాతలు ముందుకొచ్చి భారీగా వరద సహాయ విరాళాలు అందించారు. అక్షయపాత్ర వంటి సంస్థలు 10 లక్షల మందికి ఆహారం అందించడం ఇందుకు ఉదాహరణ.



- కెఎస్ జవహర్, మాజీ మంత్రి

---

# ఒకరిది సాయం...
# మరొకరిది బురద రాజకీయం

- వరద ప్రాంతాల్లో ముందుండి చంద్రబాబు సేవలు
- మహిళలకు కష్టమనేదే రాకుండా జాగ్రత్తలు
- ఆప్కో, ఇతర సంస్థల నుంచి వస్త్రాలు తెప్పించి పంపిణీ
- పాడైన గ్యాస్ సిలిండర్లకు మెకానిక్‌లతో మరమ్మతులు
- నాడు గోదారి వరదల్లో మహిళలను వదిలేసి జగన్‌రెడ్డి దాష్టీకం
- నేడు బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని బురద రాజకీయం
- ప్రభుత్వంపై అడ్డగోలుగా విషప్రచారాలు చేయిస్తూ సైకో చేష్టలు
- ముంపు ప్రాంతాల్లో ఎటువంటి సహాయం చేయని వైసీపీ నేతలు

అమరావతి(చైతన్యరథం): పౌర హితం, సంక్షేమం కోరి పాలించడం నాయకుడి లక్షణం. 40 ఏళ్ల రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులను చవిచూసిన చంద్రబాబు ఎన్నో విపత్తులను ఎదుర్కొన్నారు. విశాఖలో హుద్‌హుద్ తుఫాన్ సందర్భంగా ఆయన సహాయక చర్యల్లో ముందుండి నడిపించారు. అదే అనుభవంతో నేడు విజయవాడ వరద ప్రాంతాల్లో సహా యక చర్యలు అందించడంలో యంత్రాంగాన్ని పరుగులు పెట్టించారు. దాని కృషి ఫలితమే నేడు వరద ప్రభావిత ప్రాంతాలు కోలుకుంటున్న పరిస్థితి. ప్రభుత్వంపై నగర ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. మరోవైపు వరద ప్రాంతాల్లో బాధితులను ఏ మాత్రం పట్టించుకోకుండా బెంగళూరు ప్యాలెస్ నుంచి జగన్‌రెడ్డి బురద రాజకీయాలకు తెరలేపుతూ విష ప్రచారాలకు తెరతీశాడు. ప్రభుత్వంపై అబద్ధాలు వెళ్లగక్కుతూ తన సైకో మనస్తత్వాన్ని చాటుకున్నాడు.

### మహిళలకు ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు

వరద ప్రాంతాల్లో మహిళల కష్టాలు చెప్పనలవి కానివి. దీనిని దృష్టిలో పెట్టుకుని మరీ ముఖ్యంగా మహిళలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకున్న ప్రత్యేక జాగ్రత్తలు అభినందనీయం. ముంపు ప్రాంతాల్లో పూర్తిగా ఇళ్లు మునిగిపోయిన నిరాశ్రయులైన మహిళలను యుద్ధప్రాతిపదికన పునరావాస కేంద్రాలకు తరలించారు. అక్కడ వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఇళ్లలో మహిళలు ఇబ్బంది పడకుండా నిత్యావసర వస్తువు లతో కూడిన కిట్ల పంపిణీ నిరంతరాయంగా కొనసాగుతోంది. ఒక్కో ఇంటికి 25 కిలోల బియ్యం, లీటర్ పామాయిల్, కిలో పప్పు, కిలో చక్కెర, 2 కిలోల బంగాళాదుంపలు, 2 కిలోల ఉల్లిపాయలు సరఫరా చేస్తున్నారు. మహిళలు ఇబ్బంది పడకుండా ఇళ్ల దగ్గర పేరు కుపోయిన బురద తొలగింపు పనులు వేగంగా చేయిస్తున్నారు.

### కష్టాలను కళ్లారా చూసి అప్పటికప్పుడే వస్త్రాలు

భవానీపురం, ఊర్మిళా నగర్, కబేలా సెంటర్, డాబా కొట్టు సెంటర్లలో పర్యటన సందర్భం గా తాము పడుతున్న ఇబ్బందులను మహిళలు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. భారీ వర్షా లకు ఇళ్లలో దుస్తులు చీకిపోయి పాడైపోయాయని ఓ మహిళ కన్నీటి పర్యంతమైంది. వెంటనే అక్కడిక్కడే ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఆప్కో, ఇతర సంస్థల నుంచి వస్త్రాలు తెప్పించి స్త్రీలకు పంపిణీ చేయించారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు పాడైన గ్యాస్ సిలిండర్లు ఉచితంగా సర్వీస్ చేసేందుకు మెకానిక్‌లు ముం దుకు రాగా ఆ పనులూ చకచకా జరుగుతున్నాయి. తెలుగు మహిళా కమిటీ సభ్యులు వారంరోజులుగా వరద ముంపు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఆహార పదార్థా లు, తాగునీరు, చీరలు, దుప్పట్లను పునరావాస కేంద్రాల్లోని వారికి అందిస్తున్నారు.

### బాధితులను గోదాట్లో వదిలేసిన జగన్‌రెడ్డి

చంద్రబాబు వరద బాధితుల కోసం రేయింబవళ్లు కష్టపడుతుంటే బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చుని అసత్య ప్రచారం చేయిస్తున్నాడు. 2021లో అన్నమయ్య డ్యామ్ గేట్లు కొట్టుకు పోయిన ఘటనలో 33 మందిని బలితీసుకున్న సైకో 2022లో గోదావరి వరద బాధితు లను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాడు. నాడు ప్రజలకు గోదావరి వరదల వల్ల వచ్చిన కష్టాల కంటే జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల వచ్చిన కష్టాలే ఎక్కువయ్యా యి. ముఖ్యంగా మహిళలకు ప్రభుత్వం నుంచి సరైన సాయం అందక ఇబ్బందులు పడు తుంటే కనీసం పట్టించుకోలేదు. వరదల్లో చిక్కుకుని నిలువ నీడ కోల్పోయిన మహిళలను పునరావాస కేంద్రాలకు కూడా సరిగా తరలించలేదు. కనీసం నిత్యావసర వస్తువులు కూడా అందించలేదు. అర కిలో బంగాళా దుంపలు, పావు కిలో టమోటాలు చేతిలో పెట్టి దులిపే సుకున్నాడు. వరద బాధితులను గాలికొదిలేసిన జగన్‌రెడ్డికి పదిరోజులుగా వరద ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటూ సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షిస్తున్న చంద్రబాబును విమ ర్శించే హక్కు ఎక్కడిది? అని ప్రజలే వారిని ప్రశ్నిస్తున్నారు.

# కాలువలు, డ్రైన్ల ప్రక్షాళన

- త్వరలో సమగ్ర సర్వేకు ముఖ్యమంత్రి ఆదేశాలు
- ఆక్రమణల తొలగింపునకు చట్టప్రకారం చర్యలు
- కాలువల ఆధునికీకరణ ప్రతిపాదనలపై ఇప్పటికే ఆదేశాలు
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడి

విజయవాడ(చైతన్యరథం): గత రెండు శతాబ్దాల్లో ఎప్పుడూ లేని విధంగా భారీ వర్షాలు, కృష్ణానదికి పోటెత్తిన వరద, బుడమేరుకు పడిన గండ్లు.. వీటి కారణంగా విజయవాడ నగరంలో చాలా ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని.. ఈ పరిణామాల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు త్వరలో ఇరిగేషన్ కాలువల సమగ్ర సర్వేను చేపట్టనున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.

మంగళవారం ఆయన ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లోని మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడారు. విజయవాడ వరదల నేపథ్యంలో కాలువలు, డ్రైన్ల ప్రక్షాళనకు పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. అదేవిధంగా కాలువలు, డ్రెయిన్ల ఆధునికీకరణకు చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు రూపొందించాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఇప్పటికే ఆదేశించామని తెలిపారు. ఆక్రమణల తొలగింపునకు చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. తగిన చర్యలు తీసుకునేందుకు ఇప్పుడున్న చట్టం సరిపోతుందని.. అవసరమైతే కొత్త చట్టం చేసేందుకు సిద్ధమన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాలను పత్యేక బృందాలు అంచనా వేస్తున్నాయని.. అవసరమైతే మరిన్ని బృందాలను పెట్టి త్వరితగతిన ప్రక్రియను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఒకవేళ ఎవరైనా ఇళ్ల వద్ద లేకపోతే వారు తిరిగి వచ్చిన తర్వాత ఎన్యూమరేషన్ చేస్తారన్నారు. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన అవసరం లేదని స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని మంత్రి నారాయణ తెలిపారు.



## ఎన్నడూ లేని వరద

పది రోజుల క్రితం విజయవాడ, పరిసర గ్రామాలు వరద ప్రభావానికి గురయ్యాయి. నగరంలోని 64 డివిజన్ల లో 32 డివిజన్లు ముంపునకు గురయ్యాయి. కొన్ని డివిజన్లలో 10 అడుగులు, 8 అడుగులు, ఆరడుగులు, నాలుగు అడుగుల వరకు నీళ్లు వచ్చాయి. 200 సంవత్సరాలలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి ఇంత వర్షం రావడం, కృష్ణానదికి 11.43 లక్షల క్యూసెక్కుల నీళ్లు రావడం, బుడమేరు గండ్ల ద్వారా వచ్చిన నీళ్లతో నగరంలోని పలు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి.

స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ కార్యాలయంలోనే ఉండి సహాయక చర్యలకు మార్గనిర్దేశం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు వరద ప్రభావిత ప్రాంతాల్లో తిరిగి క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. సహాయక చర్యల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేశారు. సింగ్ నగర్ వరద ముంపు ప్రాంతాన్ని పర్యటించినప్పుడు ప్రజలు ఇబ్బందులను గమనించి నగరం మళ్లీ సాధారణ స్థితికి చేరేవరకు విజయవాడ కలెక్టరేట్లోనే ఉంటానని చెప్పి.. రాత్రింబవళ్లు పనిచేశారు. 32 డివిజన్లలో ఇప్పటికే 26 డివిజన్లు ముంపు నుంచి పూర్తిగా బయటపడ్డాయి. ఇంకా ఆరు డివిజన్లలో కొంతమేర నీళ్లు ఉన్నాయి. ఈ డివిజన్లలో బుధవారం ఉదయం కల్లా నీళ్లు పూర్తిగా పోయేలా అధికారులు, సిబ్బంది స్పెషల్ డ్రైవ్ కింద కృషి చేస్తున్నారని మంత్రి నారాయణ చెప్పారు.

## 10 వేల మంది పారిశుద్ధ్య సిబ్బంది

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 7,500 మంది శానిటేషన్ వర్కర్స్, నగరంలో 3,000 మంది మొత్తం కలిపి 10,000 మంది పారిశుద్ధ్యం మెరుగుపర్చేందుకు రేయింబవళ్ళు పనిచేస్తున్నారు. అంత వరద నీరు వచ్చినా ప్రభుత్వం ప్రత్యేక చర్యలతో నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగింది. రోజుకు 12 లక్షల ఆహార ప్యాకెట్లు బాధితులకు అందించాం. ఒక్కో రోజు 8 లక్షలు, ఇంకో రోజు 6 లక్షలు, సోమవారం కూడా 3 లక్షల ఫుడ్ ప్యాకెట్స్ అందించాం. మొదట్లో 30 లక్షల వాటర్ బాటిళ్ళు, ఇంకో రోజు 26 లక్షలు, 20 లక్షలు, సోమవారం 10 లక్షలు అందించాం. బిస్కెట్ ప్యాకెట్స్ మొదట్లో 12 లక్షలు, 10 లక్షలు, 8 లక్షలు, సోమవారం 3 లక్షలు అందించాం. విద్యుత్తు, మంచినీటి సరఫరాను పునరుద్ధరించాం. సోమవారం ఇచ్చిన వాటర్ కనెక్షన్లకు సంబంధించి మాత్రం ఈ నెల 12వ తేదీ వరకు ఆ నీటిని తాగడానికి, వంటకు ఉపయోగించవద్దని మైకుల ద్వారా అవగాహన కల్పిస్తున్నాం. ముఖ్యమంత్రి ఐవీఆర్ఎస్ ద్వారా, ఫిజికల్ మార్గాల ద్వారా, స్వయంగా సమాచారం తెప్పించుకుని, సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించేలా క్షేత్రస్థాయిలో అధికారులకు, సిబ్బందికి మార్గనిర్దేశం చేస్తున్నారని మంత్రి నారాయణ చెప్పారు.

## ముంపు ప్రాంతాల్లో పర్యటన

నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొంగూరు నారాయణ మంగళవారం పర్యటించారు. కుందావారి కండ్రిక, నున్న నూజివీడు రోడ్డులో ఇప్పటికీ వరద ప్రవాహం కొనసాగుతోంది. రోడ్లు, ఇళ్ల మధ్య ఉన్న నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపించే పనులను మంత్రి పరిశీలించారు. పొక్లెయిన్లు, భారీ యంత్రాలతో వరద నీటి తరలింపునకు చేపట్టిన పనులను మంత్రి దగ్గరుండి పర్యవేక్షించారు. కండ్రిక చుట్టుపక్కల కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ నీరు నిల్వ ఉందని, సాయంత్రంలోపు పూర్తిగా బయటకు తరలించేలా ఏర్పాట్లు చేశామని మంత్రి వెల్లడించారు. సోమవారం రాత్రి నుంచి తనతోపాటు అధికారులు దగ్గరుండి పనులు చేయిస్తున్నారని చెప్పారు. సాయంత్రానికి వరద పూర్తిగా తగ్గుతుందన్నారు. అనంతరం పారిశుద్ధ్య పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఇప్పటికే వరద నష్టంపై అంచనాలను రూపొందించే ప్రక్రియ కొనసాగుతోందని.. దీనిపై నివేదిక సిద్ధం కాగానే ఎవరెవరికి ఎంత పరిహారం ఇవ్వాలనే దానిపై సీఎం నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఇప్పటివరకూ 1.75 లక్షల మందికి నిత్యావసర సరకులు అందించామని మంత్రి తెలిపారు.

---

### ఏలేరు ముంపు ప్రాంతాల్లో

# పకడ్బందీగా సహాయక చర్యలు

- రైతులకు భరోసా కల్పించండి
- వైద్య సేవలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి
- కాకినాడ జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



కాకినాడ(చైతన్యరథం): ఏలేరు వరద ముంపు ప్రభావిత 21 మండలాల్లోని 152 గ్రామాల్లో సహాయక చర్యలను పకడ్బందీగా చేపట్టాలని కాకినాడ జిల్లా అధికారులను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. వరద ఉధృతిపై మంగళవారం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో ఉప ముఖ్యమంత్రి చర్చించారు. గొల్లప్రోలు ప్రాంతంలో వరదలో చిక్కుకున్న రాజుపాలెం, కోలంక, సోమవరం, ఎస్.తిమ్మాపురం, వీరవరం, కృష్ణవరం, రామకృష్ణాపురం గ్రామాల్లోని పరిస్థితిపై పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. మాధవపురం, నవఖండ్రవాడల్లోని ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు సహాయక కేంద్రాలకు తీసుకువెళ్లాలని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి శాఖల పరిధిలో దెబ్బ తిన్న రహదారులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేసేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య సేవల సిబ్బందిని అప్రమత్తంగా ఉంచడంతోపాటు, తగినన్ని ఔషధాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాణనష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. పంటలు మునిగిన రైతులకు అధికారులు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పాలని, ముంపు తగ్గాక నష్టం వివరాల నమోదును వేగంగా చేయాలని స్పష్టం చేశారు. పశు సంపదకు నష్టం కలగకుండా చూడాలన్నారు. వరద తీవ్రతకు పడ్డ గండ్లు, ఫలితంగా పంట పొలాల మునకపై అధికారులు వివరాలు అందించారు. అధికార యంత్రాంగం చేపడుతున్న చర్యలను తెలిపారు. ప్రాథమికంగా ఉన్న అంచనా మేరకు 5,485 హెక్టార్లలో వరి, 90.4 హెక్టార్లలో పత్తి పంటలు నీట మునిగాయని వివరించారు. ఇప్పటి వరకూ 2 వేల మందిని ముంపు ప్రాంతాల నుంచి సహాయక శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు. అవసరమైన ఆహారం, తాగునీరు, మందులు అందించే ఏర్పాట్లు చేశామని వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కార్యాలయం అధికారులు సోమవారం రాత్రి నుంచి ప్రతి గంటకు ఒకసారి వరద ఉధృతిపై సమాచారం తీసుకొంటూ పర్యవేక్షిస్తున్నారు.

---

# దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ రాకూడదు
- గత పొరపాట్లు పునరావృతం కావొద్దు
- ఉత్సవాల నిర్వహణపై రెండురోజుల్లో కార్యాచరణ ప్రణాళిక
- దుర్గగుడి అధికారులకు మంత్రి ఆనం ఆదేశం



విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై వున్న దుర్గమల్లేశ్వర స్వామివార్ల దసరా ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని దేవస్థానం అధికారులను దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశించారు. మంగళవారం నాడు కనకదుర్గ ఆలయాన్ని సందర్శించిన మంత్రి కొండపై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. నిర్మాణం పనుల పురోగతి అడిగి తెలుసుకున్నారు. అమ్మ వారి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏర్పాట్ల విషయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అధికారులను మంత్రి హెచ్చరించారు. గతంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. కొండ పై నిర్మిస్తున్న రిటైనింగ్ వాల్ పనులను త్వరిత్తగతిన పూర్తి చేయాలని మంత్రి ఆనం ఆదేశించారు. దసరా ఉత్సవాల నిర్వాహణకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రెండు రోజుల్లో రూపొందించుకుని రావాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. ఈ సారి అమ్మవారి ఉత్సవాలను గతంలోకన్నా మిన్నగా నిర్వహించడం ద్వారా భక్తుల మనసు గెలుచుకోవాలని మంత్రి సూచించారు. భక్తులకు ఏ మాత్రం అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో దేవాదాయ శాఖా కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రామారావు, దేవస్థానం ఇంజనీరింగ్ విభాగానికి చెందిన చీఫ్ ఇంజనీర్లు, టెక్నికల్ అడ్వైజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# వరద ప్రాంతాల్లో స్పెషలిస్టు డాక్టర్ల సేవలు

- ముందుకొచ్చిన ఐదు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు
- వారంరోజుల పాటు ప్రత్యేక వైద్యశిబిరాలు
- ఒక్కోదానికి రెండేసి వార్డుల చొప్పున కేటాయింపు
- యాజమాన్యాలతో సత్యకుమార్, నారాయణ సమావేశం



విజయవాడ(చైతన్యరథం): వరద బాధిత ప్రాంతాల్లో స్పెషలిస్టు డాక్టర్లు సేవలు అందిం చేందుకు ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ముందుకొచ్చాయి. ఇప్పటికే 30 మంది చొప్పున డాక్టర్లు, పీజీలు వరద బాధిత ప్రాంతాల్లో సేవలందిస్తుండగా అదనంగా మరో 42 మంది డాక్టర్లు, స్పెషలిస్టులు, సీనియర్ రెసిడెంట్లు, పీజీ వైద్య విద్యార్థులను పంపించేందుకు అం గీకరించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం మునిసిపల్ మంత్రి నారాయణ, వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ వైద్య కళాశాలల యాజమాన్యాలతో సమావే శం నిర్వహించారు. చిన్న అవుటుపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ, చిన్నకాకానిలోని కాటూరి, ఏలూరులోని ఆశ్రమ్, మంగళగిరి ఎన్ఆర్ఐ, ఇబ్రహీంపట్నం నిమ్రా మెడికల్ కాలేజీల ప్రిన్సిపాళ్లు, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతులు, ఆయా కాలేజీల ప్రతినిధులు పాల్గొన్నా రు. వీరితో పాటు విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాల, గుంటూరు జీజీహెచ్ కళాశా లల సూపరింటెండెంట్లు కూడా పాల్గొన్నారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి నేతృత్వంలో జనరల్, పల్మనరీ, ఈఎన్‌టీ, పిడియాట్రిక్స్, డెర్మటాలజీకి చెందిన స్పెషలిస్టు డాక్టర్లు, పీజీలు, జనరల్ సర్జన్లతో కూడిన బృందాలు ప్రత్యేక వైద్యశిబిరాల్లో వరద బాధితుల కుటుం బాలకు 16 వార్డుల్లో వారంరోజుల పాటు సేవలందిస్తారు. ఒక్కో మెడికల్ కాలేజీకి రెండు వార్డులు చొప్పున కేటాయించారు. ఒక్కో ప్రైవేట్ మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఉన్న నర్సింగ్ కాలేజీల నుంచి 25 మంది చొప్పున నర్సింగ్ విద్యార్థుల సేవలను కూడా విని యోగించుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయించింది. డాక్టర్లకు వీరు సహకరిస్తారు.

### మానసిక స్థైర్యాన్ని కలిగించాలి: మంత్రి నారాయణ

వరద బాధితుల్లో మానసిక స్థైర్యాన్ని కలిగించేలా వైద్యులు సేవలందించాలని మంత్రి నారాయణ ఈ సందర్భంగా కోరారు. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా వైద్య సేవలం దించేందుకు తామున్నామన్న భావన కల్పించాలని సూచించారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలు వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించేందుకు ముందుకు రావడం అభి నందనీయమన్నారు. జక్కంపూడి, నున్న ప్రాంతాల్లో నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ డాక్టర్లు, స్పెషలిస్టులు సేవలందిస్తారని మంత్రి తెలిపారు. డాక్టర్లు స్వయంగా వారి దగ్గరికి వెళ్లి సేవలందిస్తే 75 శాతం మేర వారికి మానసికంగా స్వాంతన కలుగుతుందని, మిగతా 25 శాతం మందుల వల్ల ఉపశమనం కలుగుందని తెలిపారు.

### వార్డుకో స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం: మంత్రి సత్యకుమార్

ఐదు ప్రైవేట్ మెడికల్ కాలేజీల నుంచి వచ్చే స్పెషలిస్టు డాక్టర్లు వార్డుకో బృందం చొప్పున సేవలందిస్తారని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. అరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లలో వార్డు సచివాలయానికో ముగ్గురు స్పెషలిస్టులతో కూడిన బృందాలు సేవలందిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం మేరకు వరద ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శాఖ పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీల స్పెషలస్టు డాక్టర్ల సేవలు అందించేందుకు యాజమాన్యాలు ముందుకురావడం అభినందనీయమన్నారు.

### ఒక్కో మెడికల్ కాలేజీకి రెండేసి వార్డులు

ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజీకి వార్డు నెంబరు 60 (వాంబే కాలనీ), వార్డు నెంబరు 61(శాంతినగర్), పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీకి వార్డు నెంబరు 56(చిట్టినగర్), వార్డు నెంబరు 57(రాజరాజేశ్వరీ పేట), కాటూరి మెడికల్ కాలేజీకి వార్డు నెంబరు 58 (అజిత్ సింగ్ నగర్), వార్డు 59(సింగ్ నగర్), ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీకి వార్డు 62 (ప్రకాష్ నగర్), వార్డు 63(రాజీవ్ నగర్), నిమ్రా మెడికల్ కాలేజీకి వార్డు 64(కండ్రిక), ఇబ్రహీంపట్నం, సిద్ధార్థ మెడికల్ కాలేజీకి వార్డు 44(న్యూ జోజినగర్), వార్డు 45(రోటరీ నగర్), గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీకి 46, 47 వార్డులు (లంబాడీపేట), 54, 55 వార్డులు (వించిపేట) కేటాయించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సి.హరికిరణ్, వైద్య విద్య డైరెక్టర్ నరసింహం, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్టేట్ నోడలాఫీసర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

### ఉచిత వైద్యశిబిరాలను సందర్శించిన మంత్రి

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాలు, 104 మొబైల్ మెడికల్ వాహనాన్ని మంగళవారం వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సందర్శించారు. వాంబే కాలనీ హెచ్ బ్లాక్, పైపుల రోడ్‌లోని ఉచిత వైద్యశిబిరాలు, ఎన్టీఆర్ సర్కిల్‌లో 104 మొబైల్ మెడికల్ వాహనాన్ని పరిశీలించారు. ఉచిత వైద్యశిబిరాలకు ఏయే ఆరోగ్య సమ స్యలతో వస్తున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆయాసం, దగ్గు, ఫంగల్ ఇన్ఫెక్షన్, చర్మ సంబంధిత సమస్యలతో వస్తున్నారని డాక్టర్లు మంత్రికి వివరించారు. డిప్యూటీ డైరెక్టర్ శివశంకరబాబు మంత్రి వెంట ఉన్నారు.







## ముఖ్యమంత్రి ఆదేశాలతో

# ఇక ఆపరేషన్ బుడమేరు..!

- ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు
- భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు రాకుండా పకడ్బందీ చర్యలు
- మంత్రి నారాయణ వెల్లడి



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు, ఆయన మార్గదర్శకాలకు అనుగుణంగా ఆపరేషన్ బుడమేరును ప్రారంభించనున్నట్లు రాష్ట్ర మునిసిపల్, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. విజయవాడలోని కలెక్టరేట్‌లో మంగళవారం రాత్రి మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడుతూ మునిసిపల్, ఇరిగేషన్ శాఖ, ఇతర శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో ఈ ఆపరేషన్ చేపట్టనున్నట్లు వివరించారు. బుడమేరు ఆక్రమణలకు పాల్పడిన వారికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యామ్నాయాల్ని చూపి సమస్యలను పరిష్కరించనున్నట్లు వివరించారు. వరద ప్రవాహానికి ఎలాంటి ఇబ్బందీ లేకుండా అత్యంత పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు వివరించారు. ముఖ్యంగా మునిసిపల్ ప్రాంతాల్లో నీటి ప్రవాహ మార్గాలు బాగా కుంచించుకుపోయాయని.. వీటిపై సమగ్ర సర్వే చేసి పరిస్థితిని చక్కదిద్దనున్నట్లు వివరించారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం సాయంత్రం నాటికి పారిశుద్ధ్య కార్యక్రమాలను పూర్తిచేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా ఐఏఎస్ మొదలు కిందిస్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశారని వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు రాకుండా ఉండేందుకు అన్ని విధాల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. ఆపరేషన్ బుడమేరును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మంత్రి నారాయణ పిలుపునిచ్చారు.

### భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు: మంత్రి సవిత

వరద విపత్తును ఎదుర్కోవడంలో భాగస్వాములైన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ కార్యాలయాన్ని క్యాంపు కార్యాలయంగా మార్చుకొని ప్రతి ఒక్కరికీ సహాయ కార్యక్రమాలకు సంబంధించి మార్గనిర్దేశం చేశారన్నారు. మంత్రులు ఏమిచేయాలి..ఎమ్మెల్యేలు ఏమి చేయాలి.. ఏ అధికారి ఏ పనిచేయాలి అని చాలా స్పష్టంగా వివరిస్తూ సహాయ కార్యక్రమాలు విజయవంతంగా నడిచేందుకు రాత్రింబవళ్లు కృషిచేశారని, ఇందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ముందుకొచ్చి విరాళాలు అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

చైతన్యరథం

# వరద బాధితులకు అండగా టీమ్ యువగళం

## ఆహారం, మంచినీరు అందించి దాతృత్వం చాటుకుంటున్న వాలంటీర్లు



అమరావతి (చైతన్య రథం): యువగళం వాలంటీర్లంటే రాష్ట్రంలో తెలియని వారుండరు. ఎన్నికలకు ముందు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర యావత్ రాష్ట్ర యువత, ప్రజానీకాన్ని చైతన్యవంతం చేసింది. చిత్తూరుజిల్లా కుప్పంనుంచి మొదలైన పాదయాత్ర ముగిసే వరకు అడుగడుగునా వైసీపీ ప్రభుత్వం సృష్టించే అవరోధాలను ఎదుర్కొంటూనే విజయవంతంగా కొనసాగింది. యువనేత నారా లోకేష్ చేపట్టిన మహాయజ్ఞంలో మేము సైతం అంటూ తెలుగుయువత రాష్ట్ర ప్రధానకార్యదర్శి అనిమిని రవినాయుడు నేతృత్వంలో ముందుకొచ్చి స్వచ్ఛందంగా సేవలందించిన వాలంటీర్ల త్యాగాలు చరిత్రపుటల్లో సజీవంగా నిలిచిపోతాయనడంలో సందేహం అక్కర్లేదు. ఇలాంటి వాలంటీర్లు యువగళం పాదయాత్రలో జైలు జీవితాన్ని సైతం ఎదుర్కొనే పరిస్థితి వచ్చినా, ఎక్కడా ధైర్యం కోల్పోకుండా యువనేతతోనే తమ ప్రయాణమంటూ పార్టీ పట్ల తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారు. అలాంటి వాలంటీర్లు పార్టీ అధికారంలోకి వచ్చినా సమాజంపట్ల తమకున్న సేవాదృక్పథాన్ని మాత్రం ఎక్కడా మర్చిపోలేదు. ఊహించని విపత్తును ఎదుర్కొంటున్న విజయవాడ నగరంలో ఆకలితో ఇబ్బందులు పడుతున్న ప్రజల వద్దకు ఆహారం, మంచినీరు, బిస్కెట్లు అందిస్తూ సేవాగుణాన్ని చాటుకున్నారు. సమాజంపట్ల, ప్రభుత్వంపట్ల, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌పట్ల తమకున్న నిబద్ధతను నిరూపిస్తున్నారు. రాజరాజేశ్వరిపేట, కండ్రిక, రామలింగేశ్వరనగర్ వంటి లోతట్టు ప్రాంతాల్లోనూ ప్రమాదకర పరిస్థితుల్లో వరదలో చిక్కుకున్న నివాసాల వద్దకు ధైర్యంగా వెళ్లి ఆహారం, మంచినీరు అందించారు. కార్యక్రమంలో యువగళం టీమ్ సభ్యులు నారా ప్రశాంత్, పూర్ణ, రమేష్, బాబి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## వరద బాధితులకు ఏపీ సీడ్స్ రూ.25 లక్షలు విరాళం



ఏపి సీడ్స్ సీఎస్ఆర్ ఫండ్స్ నుంచి వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు సమక్షంలో ఏపి సీడ్స్ ఎండీ శివప్రసాద్, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ మంగళవారం అందచేశారు. ఆకస్మిక వరదలు, భారీ వర్షాలు తీరని నష్టం మిగిల్చాయని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, సంస్థలు అవకాశం మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి తమ వంతు సాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు.

## సీఎం సహాయనిధికి టీడీపీ కుటుంబాల విరాళం



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం గోపాలపురం నియోజకవర్గం ద్వారకా తిరుమల మండలం మారంపల్లి గ్రామా నికి చెందిన చిలుకూరి శ్రీనివాసరావు, సునీత దంపతుల కుమారుడు భానుతేజ 16వ పుట్టినరోజు సందర్భంగా పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యను కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.5వేల చెక్కును అందజేశారు. అలాగే సత్యసాయి జిల్లా కదిరి నియోజక వర్గం నల్లచెరువుకు చెందిన జి.ఎం.చలపతినాయుడు కుమార్తె భావన 17వ జన్మదినాన్ని పురస్కరించుకుని సీఎం సహాయనిధికి రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా రామయ్య ఇరు కుటుం బాలను అభినందించి ఇలాంటి సహాయ సహకారాలు అందించడంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ముందుంటారని ప్రశం సించారు. భానుతేజకు, భావనలకు జన్మదిన శుభాకాంక్ష లు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భానుతేజ కుటుంబసభ్యులు శ్రీనివాసరావు, సునీత, మోక్షశ్రీ, జి.ఎం.భావన కుటుంబసభ్యులు చలపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి

# ఇసుక బోట్లతో ప్లాన్

- కుట్ర వెనుక జగన్‌రెడ్డి, సజ్జల, నందిగం సురేష్, తలశిల
- ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని వైసీపీ నేతల కుట్ర
- పాత్రధారులతో పాటు సూత్రధారులను అరెస్టు చేయాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య డిమాండ్



మంగళగిరి(చైతన్యరథం): జాతీయ సంపదైన ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి ఇసుక బోట్లతో కుట్ర పన్ని ప్రజల ధన, మాన, ప్రాణాలు తీసి చట్టబద్ధంగా ఎన్నికైన కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని వైసీపీ నేతలు కుట్ర పన్నారని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. ఈ కుట్ర వెనుక జగన్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, నందిగం సురేష్, తలశిల రఘురాం ప్లాన్ ఉందన్న వర్ల పాత్రధారులతో పాటు సూత్ర ధారులను కూడా అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యా లయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వరదకు ముందు రోజు ఉద్దండరాయుని పాలెంలో ఉన్న పడవలను కావాలనే ప్రకాశం బ్యారేజీ వైపునకు తెచ్చి బ్యారేజీని ఢీకొనే విధంగా నిలబెట్టారు. ఆ బోట్లు సరిగ్గా ఢీకొని ఉంటే దివిసీమ ఉప్పెన కంటే ప్రమాదం ఘోరంగా ఉండేది. వందల ఊర్లు వరద ఉధృతికి కొట్టుకు పోయేవి. దాదాపు 20 లక్ష ఎకరాల సాగును నాశనం చేసేందుకు కుట్ర చేశారు. వైసీపీ నేతల అధికార దాహానికి ప్రజల ప్రాణాలను బలిచేయాలని చూశారని ధ్వజమెత్తారు. దీనిని అధికారులు సీరియస్‌గా తీసుకుని దేశ ద్రోహ నేరంతో సమానంగా భావించి ప్రత్యేకంగా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కుట్రపై డీజీపీ ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఇంత విధ్వంసానికి కుట్ర చేసిన వారిని విడిచిపెట్టకూడదని కోరారు.

### ఐదేళ్ల అరాచక పాలనలో ఎన్నో ఘటనలు

జగన్ గత ఐదేళ్ల అరాచక పాలన కుట్రలు కుతంత్రాలతోనే సాగింది. ఆయన పాలన అంతా నేరపూరితమే. అధికారంలోకి రావడానికి ఎన్నో క్రిమినల్ ఆలోచనలు చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం బాబాయిని గొడ్డలి వేటుకు బలిచేశారు.. ఆ కేసును అడ్డుకు నేందుకు సీబీఐ అధికారులపై కూడా కేసులు పెట్టించారు. కోడి కత్తి కేసులో శీను అనే దళిత యువకుడిని బలిచేశారు. ఐదేళ్లు అతడు జైల్లో మగ్గటానికి జగన్ రెడ్డే కారణం. తునిలో రైలును దహనం చేశారు. ఈ ఘటనలన్నీ జగన్ రెడ్డి, సజ్జలకు తెలియకుండా జరగలేదు. అధికారం నిలబెట్టుకోవడానికి నానా గడ్డి తినేలా 2024 ఎన్నికల ముందు గులకరాయి డ్రామాకు తెరలేపారు. ఏదైనా చేసి అధికారం పొందాలని పన్నాగం పన్నారు. ఎప్పుడు లేని విధంగా రికార్డులను తగలబెట్టి తప్పుల నుంచి తప్పించుకోవాలని చూశారు. రాజకీయ లబ్ధి కోసం పింఛన్లు ఇవ్వకుండా ఎండల్లో తిప్పి 33 మంది అవ్వాతాతల చావుకు కారణమయ్యారు. ఈ క్రిమినల్ ఆలోచనలతోనే నేడు ప్రకాశం బ్యారేజీకి ఎసరు పెట్టాలని చూశారని ధ్వజమెత్తారు.

### కుట్ర వెనుక ఎవరున్నా వదిలేది లేదు

ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టిన పడవలకు వైసీపీ రంగులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దేవాలయం లాంటి టీడీపీ కార్యాలయంపై దాడి చేయించడానికి వెనుకాడని వ్యక్తి బ్యారేజీపై కుట్ర చేయలేదంటే ఎవరు నమ్ముతారు? నేడు వరద బాధితులకు చంద్రబాబు ఆపన్న హస్తం ఇచ్చి ఆదుకున్నారు. బురదలో తిరిగి ఆయన బాధితులకు భరోసా కల్పించారు. జగన్ అధికారంలో ఉంటే అల్లాడేవాళ్లమని బాధితులే అంటున్నారు. ముద్రగడ పద్మనాభం ను కులం మార్చుకునేలా చేసిన ఘనత జగన్‌రెడ్డిదే. అంతేకాకుండా ప్రకాశం బ్యారేజీ విధ్వంసానికి కుట్ర పన్నిన మాజీ ఎంపీ నందిగం సురేష్ కటకటాల్లో ఉంటే జగన్ వెళ్లి ఆయనను పరామర్శించాలనుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఆయనను పరామర్శించడం పై జగన్ మరోసారి పునరాలోచించు కోవాలని సూచించారు. ప్రకాశం బ్యారేజీకి ఎసరు పెట్టిన వ్యక్తులు మున్ముందు ఏదైనా చేయవచ్చు. అధికారులు, ప్రజలు వారి కుట్రపూరితమైన ఆలోచనలపై అప్రమత్తం గా ఉండాలి. పోలీసుల రిమాండ్ రిపోర్టు లో కూడా ఇది కుట్ర అని స్పష్టమైంది. ఇసుక పడవలు ఢీకొన్న దాని వెనుక ఎవరు ఉన్నా శిక్షిస్తామని స్పష్టం చేశారు.

# 'బోట్ల' వెనుక భారీ కుట్ర

- కొట్టుకురాలేదు, కొట్టుకొచ్చేట్లు చేశారు
- బ్యారేజీ విధ్వంసానికీ సిద్ధమయ్యారు
- జగన్ బ్యాచ్‌పై దేశద్రోహం కేసులు పెట్టాలి
- హోంమంత్రి అనిత ఆగ్రహం



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రకాశం బ్యారేజీకి బోట్లు కొట్టుకు రాలేదని, కొట్టుకు వచ్చేటట్టు చేశారని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. బ్యారేజీని ఢీకొన్న బోట్లు ప్రమాదవ శాత్తు రాలేదని... ఇది కుట్రపూరితంగా కొందరు చేసిన పనేనని చెప్పారు. తొలుత బోట్లు కొట్టుకొచ్చాయనే అనుకున్నామని... కానీ ఘటనపై విచారణ జరిపించిన తర్వాత నివ్వెరపోయే విషయాలు తెలిశాయని అన్నారు. విశాఖపట్నం సర్క్యూట్ హౌస్‌లో మంత్రి అనిత మంగళవారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లో పెట్టేందుకు కుట్ర చేశారని... ఇందులో భాగంగా విధ్వంసం సృష్టించేందుకు, ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా వాళ్లు సిద్ధమయ్యారని అలాంటి వాళ్లను దేశద్రోహు లుగా పరిగణించాలని అన్నారు.

సాధారణంగా బోట్ల వెయిట్‌ని, సైజును బట్టి వాటిని కట్టి ఉంచుతారు. పెద్ద బోట్లను ఇనుప గొలుసులతో కడతారని అనిత చెప్పారు. చిన్నచిన్న బోట్లను కూడా ఒకదానికొకటి కట్టరని.. ఎందుకంటే ఒకటి కొట్టుకుపోతే మిగి లినవి కూడా కొట్టుకుపోతాయన్నారు. అలాంటి ది 40 నుంచి 50 టన్నుల బరువుండే మూడు పెద్ద బోట్లను కలిపి నైలాన్ తాడుతో కట్టారని చెప్పారు. ఉద్ధండరాయునిపాలెం రేవులో ఉండాల్సిన ఈ బోట్లు ఇక్కడకు ఎలా వచ్చా యని ప్రశ్నించారు. ఈ బోట్లు కౌంటర్ వెయిట్లను తాకడంతో ప్రమాదం తప్పిందని... అదే డ్యామ్ పిల్లర్లను తాకి ఉంటే పెను ప్రమా దం జరిగి ఉండేదని అనిత ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన వారిని ఏం చేయాలని ప్రశ్నించారు. ఈ బోట్ల యజమా నులు వైసీపీ నేతలు మాజీ ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం అనుచరు లని చెప్పారు. బోట్లు ఢీకొన్న ఘటన వెనుక ఇంకా ఏయే కోణాలున్నాయో దర్యాప్తు చేయా ల్సిన అవసరం ఉందని మంత్రి అనిత అన్నారు.

**దేశానికే ఆదర్శం**

విజయవాడకు వరదలు రావడం దురదృష్టం.. సీఎంగా చంద్రబాబు ఉండడం అదృష్టం. విపత్తుల నిర్వహణలో సీఎం చంద్రబాబు పనితీరు దేశానికే ఆదర్శం. గతంలో హుద్-హుద్, తిత్లీ, ప్రస్తుతం విజయ వాడ వరదలనుంచి ప్రజలను కాపాడిన తీరు అందుకు నిదర్శనం. నిరంతర సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలతో యుద్ధప్రాతిపదికన ముఖ్యమంత్రి మార్గనిర్దేశనంలో సహాయక చర్యలు చేపట్టారు. వరద ప్రాంతాలలో పునరుద్ధరణ, సహాయక చర్యలకు కలెక్టర్లకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి, అవసరమైన నిధులు అందుబాటులో ఉంచాం. వరద నీరు తొలిగిన తరువాత రోడ్లతో పాటు, ఇళ్లను కూడా శు భ్రపరచడం దేశంలో ఎక్కడా జరగలేదు. డ్రోన్ ల ద్వారా ఆహారం పంపిణీతో పాటు క్లోరినేషన్ చేయించడం ఒక మోడల్. వార్డుకో సీనియర్ ఐఏఎస్, కాలనీకో మంత్రిని నియమించి వరద బాధితులను ఆదుకున్నాం. బుడమేరు గండ్లను అంత త్వరగా పూడ్చడం ఆషామాషీ వ్యవహారం కాదని మంత్రి అనిత అన్నారు.

**ఎందుకు ఫిర్యాదు చేయలేదు**

వరద బాధితులను ఆదుకోవలసిన ప్రతిపక్ష పార్టీ ఆపద సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రకాశం బ్యారేజ్ విధ్వంసానికి మాజీ సీఎం వైఎస్ జగన్ నాయకత్వంలో కుట్ర జరిగింది. వరదలోనూ బురదజల్లే విపక్ష పార్టీ నాయకులు దేశద్రోహులు. 40 నుంచి 50 టన్నుల బరువున్న 3 బోట్లను నైలాన్ తాడుతో కడితే ఆగుతాయా? కృష్ణాకు అటువక్క ఉద్ధండరాయునిపాలెం సమీపంలో ఉండాల్సిన పడవలు ఈ పక్కకు గొల్లపూడి దగ్గరకు ఎలా వచ్చాయి? 16 టన్నుల కౌంటర్ వెయిట్ కి బదులు బ్యారేజ్ గేట్లకు, పిల్లర్లకు తగులుంటే ప్రమాదాన్ని ఊహించగలమా? జలవనరుల శాఖ, పోలీస్ శాఖ విచారణలో ఆ పడవలకు ఉషాద్రి, కోమటి రామ్మోహన్ యజమానులని తేలింది. పడవలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రంగులు ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణా సమయంలో బోట్లను పట్టుకోకుండా గత ప్రభుత్వంలో మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు సంబంధించిన వారు ఆ రంగులు వేశారా? ఇందులో మాజీ సీఎం జగన్ కార్యక్రమాల సమన్వయ కర్త తలశిల రఘురాం పాత్ర ఎంత? పడవలు పోయాయని యజమానులు కనీసం ఫిర్యాదులు కూడా చేయకపోవటం వెనుక కారణాలేంటి? 67,68 గేట్ల కౌంటర్ వెయిట్‌లు ఆ బోట్ల వల్లే ధ్వంసం అయ్యాయి. కౌంటర్ వెయిట్ లను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి పూర్తి చేసిందని మంత్రి అనిత చెప్పారు.

**దేశద్రోహం కేసులు పెట్టాలి**

16 నెలలు జైల్ లో ఉండి వచ్చిన వ్యక్తికి ఇలాంటి నేర మనస్తత్వం కాక మానవత్వం ఉంటుందా? గత ప్రభుత్వ లోపాలపై గళమెత్తిన అప్పటి ఎంపీ రఘురామకృష్ణరాజు వంటి వ్యక్తులపై దేశద్రోహం పెట్టారు. ప్రకాశం బ్యారేజ్ విధ్వంస కుట్రకు పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, పడవ యజమానుల మీదా దేశద్రోహం కేసులు పెట్టాలి. ప్రజలకు ముప్పు తెచ్చే పనులు చేసే వారిని ఏం చేయాలి? వైఎస్ జగన్ రాజకీయాల్లోనే కాదు సమాజంలో తిరగడానికి కూడా అర్హుడు కాదని మంత్రి అనిత అన్నారు.

**సాయం చేయకపోగా బురద జల్లుతారా?**

కృష్ణలంక రిటైనింగ్ వాల్ టీడీపీ ప్రభుత్వ హయాంలోనే సగం పూర్తయింది. మాజీ సీఎం జగన్ మొత్తం తన హయాంలోనే కట్టారని గొప్పలు చెప్పుకుంటున్నాడు. ప్రజల కష్టాలు విని భరోసా ఇచ్చేందుకే సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడి హోదా కూడా లేని విపక్ష పార్టీ అధినేత జగన్ ఇలా వచ్చి అలా వెళ్లి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేశారు. చిన్నారులు సైతం తాము దాచుకున్న మొత్తంతో వరదల్లో ఉన్నవారికి సాయం చేస్తున్నారు. జగన్ రెడ్డి సాయం చేయకపోగా సమర్థవంతంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మీద బురద జల్లటమే పనిగా పెట్టుకున్నాడు. ఇళ్లో పేరుకుపోయిన బురదని కూడా శుభ్రం చేయించిన ముఖ్యమంత్రిని చరిత్రలో చూశామా? వరదలపై వైసీపీ సోషల్ మీడియాలో వక్రీకరణ చేయడం తగదు. 74 ఏళ్ల వయసులో నిర్విరామంగా పని చేస్తున్న ముఖ్యమంత్రిపై విమర్శలు సిగ్గుచేటని మంత్రి అనిత మండిపడ్డారు.

**సీఎం చంద్రబాబు పనితీరుకు నిదర్శనం**

విజయవాడ సహా జిల్లాలన్నింటిలో వరద బాధితుల నమోదు ప్రక్రియ జరుగుతోంది. వరద బాధితుల ప్రక్రియ నమోదు యాప్‌లో చేపడతాం. నీళ్లలో నాని పాడైపోయిన బైక్ లు, టీవీలు, ఫ్రిజ్ లు సహా ఎలక్ట్రానిక్ పరికరాలకు మరమ్మతులు చేయించడం సీఎం చంద్రబాబు నాయకత్వానికి నిదర్శనం. భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా తుపాన్లు, వరదలను అధిగమించేందుకు విజయవాడ వరదలు, సీఎం చంద్రబాబు చేపట్టిన విధానాలు కేస్ స్టడీ అవుతాయని మంత్రి అనిత అన్నారు.

**గత పాపాలను ప్రక్షాళన చేస్తాం**

ఏలేరు వరద ప్రవాహం గురించి కాకినాడ కలెక్టర్ షన్ మోహన్ తో సమీక్షించాం. ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో ఒకేలా ఉండడం వల్ల కొన్ని చోట్ల ముంపునకు గురయింది. ప్రమాదమేమీ లేదు. కొల్లేరు, బుడమేరు, ఏలేరు అన్ని పరివాహక ప్రాంతాల్లో ఆక్రమణలపై ప్రభుత్వం దృష్టి పెడుతుంది. ఐదేళ్ల తర్వాత క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లామని ఓ ఐఏఎస్ చెప్పడం గత ప్రభుత్వ పనితీరును చెబుతుంది. గత పాలకుల పాపాలను ప్రక్షాళన చేస్తాం. తాడేపల్లిలోని విపత్తు నిర్వహణ సంస్థలో ఏర్పాటైన సాంకేతిక వ్యవస్థకు కనీసం పైసా కూడా ఖర్చు పెట్టకుండా గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి నిర్వీర్యం చేశారు. ఒడిశా రాష్ట్రంలోని వర్షాలను పర్యవేక్షించుకుని తదనుగుణంగా శ్రీకాకుళం, విజయనగరం, అల్లూరి జిల్లాల్లో ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాం. విశాఖలోని తెన్నేటి పార్కు, గోపాలపురం, సీతమ్మధార ప్రాంతాల్లో కొండ చరియలు విరిగిపడకుండా చర్యలు చేపడతామని మంత్రి అనిత చెప్పారు.



## టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిత్యావసరాల పంపిణీ

టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, టీడీ జనార్ధన్ ఆధ్వర్యంలో మంగళవారం వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోదూరి అఖిల్, యువ నాయకులు వల్లూరి కిరణ్, హాజీ హసన్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పత్తి కొనుగోళ్లు

- మార్కెటింగ్ శాఖ, సీసీఐ పరిధిలో 50 కొనుగోలు కేంద్రాలు
- గరిష్టంగా రూ.7521 మద్దతు ధరకు కొనుగోలు
- 5.79 లక్షల హెక్టార్లలో 6 లక్షల టన్నుల దిగుబడి అంచనా
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి అచ్చెన్న వెల్లడి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా పారదర్శకంగా పత్తి కొనుగోళ్ల ప్రక్రియ జరిగే విధంగా చర్యలు తీసుకున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మార్కెటింగ్ శాఖ, కాటన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొదటి దశలో 50 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. గరిష్టంగా రూ.7521 మద్దతు ధరకు కొనుగోళ్లు జరిగేలా ఎన్డీయే ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. కొనుగోలు ప్రక్రియకు నూతన మార్గదర్శకాలు విడుదల చేసినట్లు మంత్రి అచ్చెన్నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఈ ఏడాది 5.79 లక్షల హెక్టార్లలో 6 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేసినట్లు తెలియచేశారు. సీసీఐ, మార్కెటింగ్ శాఖ గుర్తించిన మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల్లోనే కొనుగోళ్లు జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కొనుగోళ్ల ప్రక్రియ జరగడంతో పాటు ఆన్‌లైన్ కొనుగోలు విధానం కోసం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రమాదాలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవడంతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు, బీమా సదుపాయం కలిగి ఉండాలని అధికారులను ఆదేశించామన్నారు. పత్తి సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజు సాయంత్రం 5 గంటల వరకు అనుమతి ఇచ్చామని, రైతుల ప్రయోజనం కోసం సాయంత్రం 6 గంటల వరకు అంటే అదనంగా ఒక గంట గ్రేస్ పిరియడ్ గా కేటాయించామన్నారు. పత్తి కొనుగోలు కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్, మార్కెటింగ్, వ్యవసాయ అధికారులు, పోలీసు, అగ్నిమాపక అధికారులతో కలిపి కమిటీ ఏర్పాటు చేసామని తెలియచేశారు.



## పాడేరు ఏజెన్సీలో మంత్రి సంధ్యారాణి పర్యటన

పాడేరు(చైతన్యరథం): భారీ వర్షాలకు అతలాకుతలమైన అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన మంత్రి సంధ్యారాణి మంగళవారం పర్యటించారు. చింతపల్లి మండలంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న మండిగుంట, పెంటపాడు, బ్రిడ్జిలను పరిశీలించారు. జి.కే వీధి మండలం, గూడెం పాత్ విలేజ్‌లో నీట మునిగి పాడైన పంట పొలాలను పరిశీలించి, రైతులతో మాట్లాడారు. జి.కే వీధి మండలం నుండి సీలేరు వరకు 40కి.మీ రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. వర్షాల వల్ల 6000 ఎకరాలలో పంటలు దెబ్బతిన్నాయని మంత్రికి అధికారులు వివరించారు.



# చరిత్రలో నిలిచిపోయేలా సీఎం చంద్రబాబు సేవలు

- వరద విపత్తును ఎదుర్కొన్న తీరు అనన్యసామాన్యం
- ఆయనకు శిరస్సు వంచి పాదాభివందనం
- సహాయక చర్యల్లో భాగస్వాములైన మంత్రులు, అధికారులు, సిబ్బందికి అభినందనలు
- మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర




విజయవాడ (చైతన్యరథం): విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు అందించిన సేవలు, ఈ విపత్తును ఆయన ఎదుర్కొన్న తీరు చరిత్రలో నిలిచిపోతాయని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. విజయవాడ కలెక్టరేట్లో మంగళవారం రాత్రి మంత్రి కొల్లు మీడియాతో మాట్లాడుతూ కృష్ణానది, బుడమేరు నుంచి వచ్చిన ఆకస్మిక వరద విజయవాడ నగరాన్ని ముంచెత్తిందన్నారు. కలెక్టరేట్ కేంద్రంగా ఈ నెల 1 నుంచి 10వ తేదీ వరకు నిర్విరామంగా ముంపు ప్రాంతాల్లో పర్యటిస్తూ మంత్రులు, ఎమ్మెల్యేలను సహాయక చర్యల్లో భాగస్వామ్యం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన సేవలు ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజలు జీవితంలో మరిచిపోరని, అందుకు ఆయనకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నామన్నారు. ఈ వరదల్లో ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు అతలాకుతలం అయ్యాయని, ఈ విపత్తు సమయంలో ముఖ్యమంత్రి సేవలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. 32 డివిజన్లలో వరదల వల్ల ప్రజలు నష్టపోగా, జక్కంపూడి, అంబాపురం వంటి ప్రాంతాల్లో కలుపుకుని 179 సచివాలయాల్లో టీం వర్క్ తో ముందుకు వెళ్లారన్నారు. ముఖ్యమంత్రి అపార అనుభవంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ 9 రోజుల్లోనే విజయవాడ నగరం సాధారణ స్థితికి చేరేలా కృషి చేసారు. బుడమేరుకు పడిన గండ్లను పూడ్చి వేయటంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది చాలా అద్భుతంగా పనిచేశారు. మంత్రి లోకేష్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంత్రి రామానాయుడు క్షేత్రస్థాయిలో సమన్వయం చేస్తూ గండ్ల పూడ్చివేతలో కీలకంగా వ్యవహరించారన్నారు. మంత్రి నారాయణ ముంపు ప్రాంతాల్లో నిరంతరం పర్యటిస్తూ శానిటేషన్, నీటి సరఫరా పునరుద్ధరణ పనులు వేగంగా చేశారన్నారు. 100 శాతం విద్యుత్ సరఫరా పునరుద్ధరించినందుకు విద్యుత్ శాఖ కృషి మరువలేనిదన్నారు. కోటి 20 లక్షల ఫుడ్ ప్యాకెట్స్, రేషన్ ను 2,40,000 మందికి సరఫరా చేయాల్సి ఉండగా రెండు లక్షల 187 మందికి ఆరు రకాల వస్తువులతో అందించ గలిగాం. 150 బోట్లు, 24 ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు, 6 హెలికాప్టర్లతో వరద బాధిత ప్రాంతాల్లో సేవలందించగలిగారు. నూతన సాంకేతికతను అందుబాటులో తెచ్చి డ్రోన్స్ ద్వారా ఫుడ్ పాకెట్స్ మనుషులు వెళ్లలేని చోటుకు కూడా అందించాం. కనీవిని ఎరుగని రీతిలో సాంకేతికతను ఉపయోగించాం. ఇప్పటివరకు ప్రజలు, ఉద్యోగులు ముఖ్యమంత్రి పిలుపునకు స్పందించి రూ.270 కోట్లు విరాళాలుగా అందించినందుకు అభినందనలు. ఇలాంటి విపత్తు సమయాల్లో సాయానికి ప్రజలందరూ ముందుకు రావటం మంచి పరిణామం. ముఖ్యమంత్రి వినాయక చవితిని కూడా విజయవాడ కలెక్టరేట్లో చేసుకోవటం ఆయన అంకితభావానికి నిదర్శనం. వరద నష్టం అంచనా వేసేందుకు సెంట్రల్ టీం రెండోసారి వస్తోంది. సహాయక చర్యల్లో భాగస్వామ్యమైన మంత్రులు, అధికారులు, సిబ్బంది, అందరికీ అభినందనలు తెలియజేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# వరద నష్టం నమోదుపై ఆందోళన వద్దు

## - బాధితులకు మంత్రి సవిత భరోసా







విజయవాడ (చైతన్యరథం): వరద వల్ల జరిగిన నష్టాన్ని సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వచ్చి నమోదు చేస్తారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత భరోసా ఇచ్చారు. మంగళవారం విజయవాడ నగరంలోని 54, 55, 56 డివిజన్లలో టీడీపీ నాయకులు ఎంఎస్ బేగ్, సుబ్బారావు, జగన్ మోహన్‌తో కలిసి మంగళవారం మంత్రి సవిత పర్యటించారు. ముందుగా 54, 55 డివిజన్లలో...తరవాత 56 డివిజన్ వరద ప్రభావిత ప్రాంతాల్లో కలియ తిరిగారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ, షాపులకు వెళ్లి బాధితులతో మాట్లాడారు. వరదల వల్ల అన్నీ కోల్పోయి రోడ్డున పడ్డామని బాధితులు వాపోయారు. కట్టుకునే బట్టలు సైతం బురదలో తడిచిపోయి, వాడుకోడానికి వీలులేకుండా పోయాయని, గృహోపకరణాలు, వాహనాలు పాడైపోయాయన్నారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ... ఎవరూ ఆందోళన చెందొద్దని, సీఎం చంద్రబాబునాయుడు అన్ని విధాలా ఆదుకుంటారని భరోసా ఇచ్చారు. ఇంటింటికీ సచివాలయ ఉద్యోగులు వచ్చి... ఎంత నష్టం జరిగిందో నమోదు చేసుకుంటారన్నారు. ఆయా నష్టాల బట్టి ప్రభుత్వం సాయమందిస్తుందని మంత్రి తెలిపారు. ఫైరింజన్లతో ఇళ్లు, షాపులు శుభ్రం చేయించుకోవాలని సూచించారు. అనంతరం బాధితులకు నిత్యావసర సరుకులను మంత్రి పంపిణీ చేశారు. రేషన్ కార్డులేకున్నా...ఆధార్ కార్డు ఆధారంగా సరకులు పంపిణీ చేయాలని అధికారులకు మంత్రి స్పష్టంచేశారు.

**మమ్మల్ని గుండెల్లో పెట్టి చూసుకున్నారు..**

సీఎం చంద్రబాబు తమను గుండెల్లో పెట్టుకుని కాపాడుకున్నారని..అన్ని విధాలా ఆదుకున్నారని 56 డివిజన్ పాత రాజరాజేశ్వరిపేట కొత్త మసీదు వాసులు మంత్రి సవితకి తెలిపారు. వరదలు వచ్చిన రోజు నుంచి నేటి వరకూ అన్ని విధాలా తమకు సాయమందిస్తూ వస్తున్నారన్నారు. తినే తిండికి లోటు లేకుండా చూసుకున్నారన్నారు. చంద్రబాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని, ఆయన వల్లే ఇంత పెద్ద విపత్తు నుంచి త్వరగా బయటపడ్డామని ఆనందం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ...మీ కష్టాన్ని సీఎం చంద్రబాబు గుర్తించారని, అన్ని విధాలా ఆదుకోనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, పలువురు అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## గోదావరికి పెరుగుతున్న వరద

ధవళేశ్వరం: తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద గోదావరి వరద ఉధృతి క్రమంగా పెరుగుతోంది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. మంగళవారం రాత్రి 8 గంటలకు 11.75 అడుగుల నీటి మట్టం ఉండగా.. 10 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాంతానికి భారీగా వరద వస్తున్న నేపథ్యంలో బుధవారం రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రభావం కోనసీమ జిల్లాలోని లంకగ్రామాలపై తీవ్రంగా ఉండే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు.

# నిర్విరామంగా ముంపు బాధితుల సేవలోనే సీఎం చంద్రబాబు

- అయినా వైసీపీ నేతల పిచ్చి ప్రేలాపనలు
- శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆగ్రహం



విజయవాడ (చైతన్యరథం): భారీ వర్షాలు, వరద వల్ల తీవ్రంగా దెబ్బతిన్న విజయవాడ ప్రజల కష్టాలు తీర్చేందుకు, వీధిన పడిన వేలాది కుటుంబాలను ఆదుకునేందుకు అహర్నిశలు, అనుక్షణం పరితపిస్తున్న నాయకుడు సీఎం చంద్రబాబు అని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కొనియాడారు. ప్రభుత్వ సాయానికి తోడుగా పెద్ద మనసు చేసుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన పలువురు సీఎం చంద్రబాబును కలిసి విరాళాలు అందజేశారన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మంగళవారం మీడియాతో సుధీర్‌రెడ్డి మట్లాడుతూ విష్ణు కెమికల్స్ ఇండస్ట్రీవారు రూ.25 లక్షలు, తన స్నేహితుడికి చెందిన రేజ్ పవర్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ రూ.50 లక్షలు విరాళం ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత పది రోజులుగా యుద్ధ ప్రాతిపదికన వరద సహాయక చర్యలను చేపట్టిందన్నారు. ప్రతి ఎమ్మెల్యేకు ఒక డివిజన్ బాధ్యతలు అప్పగించారు.

నేను 64వ డివిజన్లో సహాయక చర్యలు, శానిటేషన్, నిత్యవసర వస్తువుల సరఫరా వంటి పనులు పర్యవేక్షించాను. ప్రభుత్వం ప్రజల కోసం ఇంత చేస్తుంటే వైసీపీ నాయకులు పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. గతంలో వరదలు వస్తే అప్పటి సీఎం ఏరియల్ సర్వే నిర్వహించి ఇంటికి వెళ్లిపోయిన పరిస్థితి మనం చూశాం. కానీ, ఇప్పుడు విజయవాడ కలెక్టరేట్‌నే కార్యాలయంగా చేసుకుని సీఎం చంద్రబాబు 10 రోజులుగా పరిపాలన సాగించారు. ప్రతి నిమిషం ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

నా భార్య, అమ్మ కూడా వరద బాధితుల నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నారు. ఇప్పటికే మా అమ్మ రెండు వేల చీరలు పంచి పెట్టారు. శ్రీకాళహస్తి ఇండస్ట్రీస్ తరఫున రూ.1.3 కోట్లు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తరఫున రూ.25 లక్షలు అందించారు. అలాగే, శ్రీకాళహస్తి హోటల్స్ అసోసియేషన్ కూడా విరాళం అందించనుంది.. చంద్రబాబు ఒక విజనరీ లీడర్. ఈ విపత్తు సమయంలో మేము సైతం అంటూ ముందుకొచ్చి సాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి సెల్యూట్ చేస్తున్నట్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.

# వరద బాధితులకు ఆపన్న హస్తం

## - ముఖ్యమంత్రి సహాయ నిధికి భారీగా విరాళాలు

- చెక్కులు, అంగీకార పత్రాలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి అందజేత
- ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం రూ. 3.92 కోట్లు
- పంచాయతీరాజ్ ఛాంబర్-ఏపీ సర్పంచుల సంఘం రూ. 7.7 కోట్ల విరాళం
- రూ. 80 లక్షలు విరాళం ఇచ్చిన విలేజ్ సర్వేయర్లు








అమరావతి (చైతన్యరథం): భారీ వర్షాలు, వరదలతో నిరాశ్రయులయిన ప్రజలను ఆదుకునేందుకు ముందుకు రావాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు వివిధ సంఘాలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, పలువురు ప్రముఖులు వరద సహాయక చర్యల కోసం తమవంతు ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి మంగళవారం సాయంత్రం విరాళాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 13,097 మంది సర్పంచుల ఒక నెల గౌరవ వేతనం మొత్తం రూ.3.92 కోట్లు పవన్ కళ్యాణ్‌కి అందజేశారు. సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు ఆధ్వర్యంలో అందుకు సంబంధించిన అంగీకార పత్రాన్ని ఉపముఖ్యమంత్రికి అందజేశారు. రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ తరఫున సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీల ఒక నెల గౌరవ వేతనం రూ. 7.7 కోట్లు విరాళం ఇచ్చారు. ఛాంబర్ అధ్యక్షుడు వై.వి.బి. రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాపరెడ్డి, ఛాంబర్ ప్రతినిధులు అందుకు సంబంధించి అంగీకార పత్రాన్ని పవన్ కళ్యాణ్‌కి అందజేశారు. వీరితో పాటు ఆంధ్రప్రదేశ్ విలేజ్ సర్వేయర్లు తమ ఒక రోజు మూల వేతనం రూ.80 లక్షలు విరాళంగా ఇచ్చేందుకు అంగీకార పత్రాన్ని ఇచ్చారు. తాపేశ్వరం సురుచి ఫుడ్స్ అధినేత పి.వి.వి.ఎస్.మల్లిఖార్జునరావు రూ. 20 లక్షలు, డ్రీమ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కృష్ణ మణినేని రూ. 10 లక్షల చెక్కులను ఇచ్చారు.

### వరద పీడిత పంచాయతీలకు చార్టెర్డ్ అకౌంటెంట్ రూ.10 లక్షల విరాళం

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 400 వరద పీడిత పంచాయతీలకు రూ.లక్ష చొప్పున విరాళం ఇచ్చిన విషయం విదితమే. ఈ బాటలోనే విజయవాడ నగరానికి చెందిన ప్రముఖ చార్టెర్డ్ అకౌంటెంట్, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ గౌరవ అధ్యక్షుడు పెనుగొండ సుబ్బరాయుడు 10 వరద పీడిత పంచాయతీలకు రూ.లక్ష చొప్పున రూ.10 లక్షలు విరాళం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్కులను పవన్ కళ్యాణ్‌కి అందచేశారు. ఈ కార్యక్రమంలో చార్టెర్డ్ అకౌంటెంట్ పెనుగొండ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వరద ముంపుకు గురైన 400 పంచాయతీలకు రూ. లక్ష చొప్పున రూ. 4 కోట్లు అందచేసిన పవన్ కళ్యాణ్‌కి ఏపీ సర్పంచుల సంక్షేమ సంఘం, ఏపీ పంచాయతీరాజ్ ఛాంబర్, ఏపీ సర్పంచుల సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియచేశారు. కూటమి పాలనలో సర్పంచులకు గౌరవం లభిస్తోందని, వరద పీడిత పంచాయతీల్లో అన్ని శాఖల అధికారులు సర్పంచులను కలుపుకొని సహాయక చర్యల్లో పాల్గొన్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు.









## తడిచిన గ్యాస్ స్టవ్‌లకు ఉచితంగా మరమ్మతులు

### కేంద్రాలను పరిశీలించిన మంత్రి నాదెండ్ల

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం విజయవాడ నగరంలోని వరద ప్రభావిత ప్రాంతాలలో వంట గ్యాస్ సరఫరా సంస్థలు గ్యాస్ స్టవ్‌ల మరమ్మతుల కోసం ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశాయి. వరద ముంపు ఇళ్లలోకి చేరడం వల్ల పాడయిన గ్యాస్ స్టవ్‌లకు ఈ కేంద్రాల్లో గ్యాస్ సరఫరా సంస్థలకు చెందిన సిబ్బంది ఉచితంగా మరమ్మతులు చేస్తున్నారు. 6500 గ్యాస్ స్టవ్‌లను మరమ్మతు చేశారు. ఈ కేంద్రాలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మంగళవారం పరిశీలించారు.






## వరద బాధితులకు బాసటగా ఏపీ ఎస్ఆర్ఎం

### - మూడు రోజులు ఫుడ్ ప్యాకెట్స్, పండ్లు, బ్రెడ్లు పంపిణీ

అమరావతి (చైతన్యరథం): విజయవాడ వరద బాధితులకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ బాసటగా నిలిచింది. వరదల వల్ల తీవ్ర ఇక్కట్లకు గురయిన విజయవాడలోని పలు ప్రాంతాల బాధితులకు మూడు రోజుల పాటు ఆహార పొట్లాలు, పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేసింది. గత శుక్రవారం మొదలైన పంపిణీ కార్యక్రమం సోమవారం వరకూ కొనసాగింది. వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ ఈ మేరకు ఏర్పాట్లు చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, యూనివర్సిటీ సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, మేనేజర్లు చంద్రప్రభు, వేణుగోపాల్, శివకుమార్లు పంపిణీ బాధ్యతలను నిర్వర్తించారు. విజయవాడ పరిధిలోని గొల్లపూడి, సింగ్ నగర్, వాంబేకాలనీ ప్రాంతాల్లో రూ. 9లక్షల విలువ గల ఫుడ్ ప్యాకెట్లు, యాపిల్స్, ఐత్తాయిలు, అరటిపండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.




ఆహార పొట్లాల పంపిణీ వాహనాలను ప్రారంభిస్తున్న వీసీ మనోజ్ అరోరా

చైతన్యరథం

# క్యాన్సర్ రహిత కోవూరు నా లక్ష్యం

◆ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి




కోవూరు (చైతన్యరథం): క్యాన్సర్ రహిత కోవూరు తన లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యానించారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇందుకూరుపేటలో క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించే పింక్ బస్ సేవలను ఆమె నుంచి ప్రారంభించారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రజలలో వున్న అనుమానాలు, అపోహలు తొలగించే ప్రయత్నంలో భాగంగా మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏ.ఎన్.ఎం, ఆశ వర్కర్లు పెద్ద సంఖ్యలో స్థానికులను ఈ కార్యక్రమానికి తరలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ... తనను అడపడుచులా ఆదరించి కోవూరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించిన అక్క చెల్లెళ్ళు, అన్న తమ్ముళ్ల రుణం తీర్చుకోవడం కోసమే ప్రజాహిత కార్యక్రమం తలపెట్టినట్లు తెలిపారు. క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధి అయినప్పటికీ ప్రాథమిక దశలో గుర్తిస్తే 90 శాతం వరకు నయం అయ్యే అవకాశముందన్నారు. క్యాన్సర్ రహిత కోవూరు నియోజకవర్గంగా మార్చాలన్నా నా లక్ష్య సాధనలో అడుగడుగునా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రోత్సాహం ఉందన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పింక్ బస్ అయిదు రోజుల పాటు ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు తిరుపతి స్విమ్స్‌కు చెందిన ఆంకాలజిస్టుల ద్వారా క్యాన్సర్ వ్యాధి ప్రాథమిక లక్షణాలు గుర్తించే ప్రక్రియకు సంబంధించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. కోవూరు నియోజకవర్గంలో దాదాపు 45 రోజులు ఈ పింక్ బస్ సేవలందిస్తుందన్నారు. క్యాన్సర్ టెస్టులు చేయించుకోవడానికి భయదనక్కర్లేదని 35 సంవత్సరాలుపై బడ్డ ప్రతి మహిళ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని కోరారు. గ్రామాలలో మహిళలకు క్యాన్సర్ పరీక్షలకు సంబంధించి చేపట్టే అవగాహనా కార్యక్రమాలలో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లకు సహకరించాలని కోరారు.



# వరద బాధితులకు గోపాలపురం నియోజకవర్గ దాతల భరోసా

◆ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో

**సీఎం సహాయ నిధికి 58 లక్షల విరాళం**

విజయవాడ (చైతన్యరథం): ఊహించని విధంగా ముంచెత్తిన వరదతో ఇబ్బంది పడుతున్న బాధితులకు అండగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన పిలుపుమేరకు గోపాలపురం నియోజకవర్గ ప్రజలు, ప్రముఖులు, నాయకులు కదం తొక్కారు. వరద బాధితులను ఆదుకునేందుకు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు ఆధ్వర్యంలో తమ వంతు సహకారంగా నియోజకవర్గ నాయకులతో కలిసి 58 లక్షల 58వేల 999 రూపాయలు సేకరించారు. విరాళాలు అందించిన దాతలు అంతా కలిసి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలసి సీఎం సహాయ నిధికి రూ. 58,58,999 అందజేశారు. ఊహించని వరదతో తీవ్రంగా నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు, వరద ప్రభావిత ప్రాంతాలను సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు, స్వార్థంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న నిర్విరామ కృషిని చూసి తమ వంతు సహాయంగా గోపాలపురం నియోజకవర్గం దాతలు భారీ విరాళాన్ని అందించారు. విపత్కర పరిస్థితుల్లో మానవత్వం చాటుకుని విరాళాలు అందించిన దాతలను, నాయకులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు.

# జగన్‌రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలి

◆టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి



విశాఖ (చైతన్యరథం): జగన్‌రెడ్డికి దేవుడు మంచి బుద్ధి ఇవ్వాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి వ్యాఖ్యానించారు. మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇబ్బందులు వస్తున్నా కూడా వాటిని అధిగమించి సీఎం చంద్రబాబునాయుడు మంచి పరిపాలన అందిస్తున్నారని అన్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో ముఖ్యమంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని, బుడమేరు పరిస్థితి తెలియని జగన్మోహన్‌రెడ్డి రోజుకో అబద్ధం ప్రచారం చేస్తూ బురద రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ అసమర్థత వల్లే విజయవాడకు వరదలు వచ్చాయని అసత్యాలు ప్రచారం చేస్తున్న జగన్ అండ్ కో... బుడమేరు ముంపుకు వైసీపీ నేతలు కారణం కాదా? అని ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు కష్టాల్లో ఉన్న ప్రజల కోసం ఏడు పదులు వయస్సులోనూ వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ... సహాయక చర్యల్లో పాల్గంటున్నారని, ఇవే వరదలు జగన్మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు వస్తే ఏరియల్ సర్వే చేసి మామా అనిపించేవారని దుయ్యబట్టారు. గత పది రోజులుగా ప్రజలు వరదలతో విలవిలాడుతుంటే జగన్మోహన్‌రెడ్డి కేవలం రెండు రోజులు పర్యటించి రాజకీయ ఆరోపణలు చేస్తూ ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం బాధితులకు ఒక్క పులిహార ప్యాకెట్ కూడా ఇచ్చిన పాపాన పోలేదని, విరాళంగా ప్రకటించిన కోటి రూపాయాలు కూడా ఇంత వరకు ప్రభుత్వానికి చేరలేదన్నారు. అధికారంలోకి ఉన్నప్పుడు ప్రజల్ని దోచుకున్న జగన్ రెడ్డికి వరద బాధితులకు సాయం చేసేందుకు మాత్రం చేతులు రాకపోవడం బాధాకరమన్నారు.

# సర్వస్వం కోల్పోయిన వారిని ఆదుకుందాం

◆విజయవాడ వరద బాధితులకు అండగా

**నిలుస్తున్న కర్నూలు జిల్లా టీడీపీ నేతలు**



కర్నూలు (చైతన్యరథం) : గత 12 రోజులుగా ఎన్నడూ కనివినీ ఎరుగని రీతిలో విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తడంతో ప్రజలు సర్వస్వం కోల్పోయి బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని, వారిని ఆదుకునేందుకు తమవంతుగా సాయం చేసేందుకు పలువురు ముందుకు వస్తున్నారు. వరద బాధితులకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు టీ.జీ. భరత్ జిల్లాలోని అన్ని అసెంబ్లీల శాసనసభ్యులు, పార్టీ ఇన్‌ఛార్జ్ ల నుంచి నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, వంట నూనే, ఉప్పు, గోదుమరవ్వ, కారం, పసుపు, చెక్కర, గోదుమపిండి, చింతపండు, పోపు దినుసులు, సబ్బులు ఇలా ఒక కిట్టు తయారు చేయించి మొత్తం 10వేల కిట్లను వరద బాధితులకు 6 వాహనాల్లో తరలించారు. ఈ వాహనాలను జిల్లా కలెక్టర్ రంజిత్ భాష, ఎస్పీ బిందు మాధవ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ప్రతిఒక్కరూ బాసటగా నిలవాలి

◆టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు



గుడివాడ (చైతన్యరథం): వరద బాధితులుకు ప్రతిఒక్కరూ బాసటగా నిలవాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపునిచ్చారు. ప్రకృతి విపత్తులో ఇల్లు మునిగి... పంటలు పోయి.... రోడ్లు, త్రాగునీటి వ్యవస్థలు నాశనమై కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలని కోరారు. మంగళవారం గుడివాడ నియోజకవర్గంలోని పునరావాస కేంద్రాలను ఆయన పరిశీలించారు. నందివాడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ముంపు గ్రామాల ప్రజలతో కలిసి ఎమ్మెల్యే రాము భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేడు వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రం బృందం నందివాడలో పర్యటిస్తుందని వారికి వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న ఇళ్లు, పొలాలను చూపించి సాయం కోరతామని తెలిపారు. పునరావస కేంద్రాల్లో 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, పరిసరాలన్ని పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కోరారు. చరిత్రలో ఎన్నడూ చూడని ఉపద్రవం వచ్చి లక్షలాది మంది నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నందివాడ మండలంలో వరద వచ్చి వారం రోజులు గడిచిన ఇంకా తగ్గకపోవడం వరద తీవ్రతకు నిదర్శనమన్నారు. వరద బాధిత గ్రామాల్లోని 12వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని, వారిలో 7వేల మంది వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉన్నారని రాము వెల్లడించారు.

పునరావస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఇల్లు మునిగి... పంటలు పోయి.... రోడ్లు, త్రాగునీటి వ్యవస్థలు నాశనమై ప్రజలు తీవ్ర కష్టాల్లో ఉన్నారని వారికి మనమందరం అండగా నిలవాలని రాము విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు, నందివాడ గుడివాడ రూరల్ మండలాల టీడీపీ అధ్యక్షులు దానేటి సన్యాసిరావు, వాసే మురళి, నందివాడ ఎండిఓ నాగేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ మల్లికా, ఆర్.ఐ గణేష్, ఎమ్మెలు శ్రీనివాసరావు, చంటిబాబు, నందివాడ టిడిపి నాయకులు చాట్రగడ్డ రవి, సీతయ్య , దారం శ్రీను, శివ, ఏసు పాదం, కొండలు, కొల్లు రమ్య, గోకవరపు సునీల్, పలు ప్రభుత్వ శాఖల యంత్రాంగం, సచివాలయ ఉద్యోగులు, పలు గ్రామాల పెద్దలు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు పనులు వేగవంతంగా చేపట్టాలి

◆ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట (చైతన్యరథం): ఇటీవల కురిసిన వర్షాలకు, వరద ఉధృతికి బూదవాడ ఆర్.ఎన్ తండా గ్రామాలలో అంతర్గత రహదారులు, బూధవాడ, ఆర్ఎన్ తండా మధ్య నిర్మించిన బ్రిడ్జి కోతకు గురైన రహదారులను సంబంధిత అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పరిశీలించారు. అత్యంత ప్రాధాన్యత గల ఈ రోడ్డు ద్వారా బూదవాడ, రెడ్యా నాయక్ తండ, అన్నవరం, బలుసుపాడు వెళ్ళుటకు రాకపోకులకు అంతరాయం ఏర్పడింది. ఈ కారణంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చొరవతో అల్ట్రాటెక్ వారి సౌజన్యంతో పూర్తి కావస్తున్న తాత్కాలిక మరమ్మత్తులు పునరుద్ధరించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, యూనాల గోపీచంద్, గద్దం హుస్సేన్, పొట్టపొంగు బాబురావు, సీలం లక్ష్మయ్య, మైల రమణారెడ్డి, బాలాజీ, పటాపంచుల తిరపారావు, బుజ్జి బాబు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల పాలిట ఆపద్బాంధవుడు సీఎం చంద్రబాబు

వరద ముంపులో చిక్కుకుని ఆహారం, నీటి కోసం అల్లాడుతున్న వారి బాధలు తీర్చేందుకు సీఎం చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్నే తన నివాసంగా మార్చుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతంలోని 179 సచివాలయాల పరిధిలో 32 మంది ఐఏఎస్ లను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులను వరద ప్రాంతాలలో పర్యటిస్తూ సహాయ చర్యలను పర్యవేక్షించాలని ఆదేశించారు. బాధితులకు మనో ధైర్యం దెబ్బ తినకుండా ప్రభుత్వం అండగా ఉంటుందన్న నమ్మకం కల్పించేలా ఆదివారం ఉదయం నుంచి వరద ప్రాంతాలలో పర్యటిస్తూ వారు చెప్పే ఇబ్బందులన్నీ స్వయంగా రాసుకున్నారు. తక్షణ సాయంగా ముందుగా వివిధ హోటళ్ళ యాజమాన్యాలతో మాట్లాడి అందుబాటులో ఉన్న ఆహారం మొత్తాన్ని బాధితులకు అందించేందుకు ఆదేశించారు. మంగళగిరిలోని అక్షయపాత్రకు వరద బాధితులకు ఆహారం అందించే బాధ్యతని అప్పగించారు. అక్షయ పాత్ర ద్వారా లక్షల మందికి ఆహారం అందించారు. కొంతమందికి బోట్ల ద్వారా, కొంతమందికి వాహనాల్లో, హెలికాప్టర్ల ద్వారా మరికొంతమందికి డ్రోన్ల ద్వారా ఆహారం అందించారు. రోజుకు 6 నుండి 8 లక్షల మందికి అల్పాహారం, మధ్యాహ్న, రాత్రి భోజనం ప్యాకెట్లను అందించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసు, రెవెన్యూ అధికార బలగాలు మొత్తాన్ని సహాయ చర్యల్లో దింపారు. ట్రాక్టర్ల ద్వారా, బోట్ల ద్వారా వరద బాధితులను ముంపు నుంచి బయటకి చేర్చి పునరావాస కేంద్రాలకు తరలించారు.



హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేస్తే వాస్తవ నష్టం, బాధితుల కష్టం తెలియవని పలుమార్లు పోక్లెయిన్‌పై పర్యటించి ప్రజలుపడుతున్న ఇబ్బందులు తెలుసుకున్నారు. కేంద్రంతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ కేంద్రం సాయమందించాలని కోరారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన బృందంతో కలిసి రాష్ట్రంలోని వరద ప్రాంతాలలో పర్యటించారు. జరిగిన నష్టంపై నిపుణుల బృందం అంచనా అందిన వెంటనే తక్షణ, దీర్ఘకాలిక సహాయం అందిస్తామని శివరాజ్ సింగ్ తెలిపారు.

వరద బాధితులకు సాంత్వన చేకూర్చేందుకు చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలు

1. ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ, కందిపప్పు, కేజీ చక్కెర, లీటర్ పామాయిల్, ఒక్కో కిలో చొప్పున ఉల్లిపాయలు, బంగాళాదుంపలతో కూడిన నిత్యావసరాల కిట్ ను అందచేస్తున్నారు.

2. రాష్ట్రం నలుమూలల నుంచి ఫైర్ ఇంజన్లను తెప్పించి, వరద ముంచెత్తిన ఇళ్లను, వీధులను శుభ్రం చేయిస్తున్నారు.

3. బ్యాంకర్లతో మాట్లాడి వరద బాధితుల రుణాలను రీ షెడ్యూల్ చేయాలనీ, అంతే కాకుండా ఈఎంఐ ల కోసం వత్తిడి చేయొద్దని సూచించారు.

4. దెబ్బ తిన్న వాహనాలకి భీమా సొమ్ము అందేలా భీమా సంస్థలతో సంప్రదింపులు జరిపారు.

5. ఇళ్ళు, వ్యాపారాలు దెబ్బ తిన్న వారికి ఆర్థిక సాయం అందించేందుకు కసరత్తు చేస్తున్నారు.

6. వరద వలన ఇళ్లల్లో పాడయిన వస్తువులను బాగు చేయించేందుకు ప్రభుత్వం అర్బన్ కంపెనీ తో కలిసి తక్కువ ధరలకె ఎలక్ట్రీషియన్, ప్లంబర్, పెయింటర్, కార్పెంటర్, ఏసీ మెకానిక్, ఇళ్లను శుభ్రపరిచే వారి సేవలను అందిస్తుంది. యాప్ డౌన్ లోడ్ చేసుకోవడం, టెక్నిషియన్లను బుక్ చేయటం కోసం సచివాలయ సిబ్బందికి బాధ్యతలు అప్పగించనున్నారు.

7. నగరంలో నాలుగయిదు చోట్ల మెకానిక్‌లను ఉంచి వాహనాలను రిపేర్ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకయ్యే ఖర్చుని అవసరమైతే ప్రభుత్వమే సబ్సిడీ లేదా పూర్తిగా భరించేందుకు కసరత్తు చేస్తున్నారు.

8. వరద నష్టాన్ని అంచనా వెయ్యడానికి, సహాయ చర్యలు చేపట్టి పరిహారం అందించడానికి కూడా ప్రభుత్వం ప్రత్యేక యాప్ ను తెచ్చింది.

వరద ప్రాంతాలలో ప్రభుత్వ వైద్య సహాయం

పది రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు అంటు వ్యాధుల ముప్పు కూడా పొంచి ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఇంటింటి సర్వే నిర్వహిస్తోంది. ఈ సర్వే కోసం ప్రభుత్వం 5గురు సభ్యులతో కూడిన 150 వైద్య బృందాల్ని నియమించింది. ప్రతీ టీంలో ముగ్గురు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఒక ఏఎన్ఎమ్ (%అాచీవీ%), ఒక నర్సింగ్ సిబ్బంది ఉంటారు. దీని కోసం ప్రత్యేకంగా యాప్ కూడా రెడీ చేశారు. వారం నుంచి బురద నీరు ఉండటం వల్ల త్రాగు నీరు కలుషితమయ్యి విజయవాడ పరిసరాల్లో ఉండేవారికి అలెర్జీలు, చర్మ సంబంధిత సమస్యలు, టైఫాయిడ్, డయేరియా వంటి రకరకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది కావున సర్వే ద్వారా ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులకు ఏయే వ్యాధులున్నాయో, వ్యాధి ఏ స్థాయిలో ఉందో చూసి, వ్యాధి తీవ్రతని బట్టి దగ్గర్లోని అర్బన్ పీహెచ్ సీ(%ూఎజ%)కి గానీ లేదా ఆరోగ్య మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలు లేదా ప్రభుత్వ ఆస్పత్రులకు బాధితులను పంపుతారు.

ఇందు కోసం వివిధ ప్రాంతాలలోని వైద్య సిబ్బందిని విజయవాడకు తరలించారు. విజయవాడలోని 32 డివిజన్లలో 190 ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయడంతో పాటుగా వివిధ ప్రాంతాల్లో 104 సంచార వాహనాలను తిప్పుతూ వాటి ద్వారా కూడా ఎక్కడికక్కడ వైద్య సేవలందిస్తున్నారు. ఈ వైద్య శిబిరాలలో 150 కి పైగా మందులు అందుబాటులో ఉంచి వైద్యం కోసం వచ్చేవారికి ఉచితంగా అందచేస్తున్నారు. ఇంటింటికీ అత్యవసర మెడికల్ కిట్లు అందజేస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో స్ప్రేయింగ్, ఫాగింగ్ వంటి దోమల లార్వాల నిర్మూలనా కార్యక్రమం చేపట్టారు.

\- రావి రాధాకృష్ణ
ఎన్ఆర్ఐ గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు

# ప్రకాశం బ్యారేజీ కూల్చేయాలని జగన్‌రెడ్డి కుట్ర

- లక్షలాది మంది ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైసీపీ
- కుట్రకు పాల్పడిన వారిపై దేశ ద్రోహం కేసు పెట్టాలి
- డిమాండ్ చేసిన ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్



జగ్గయ్యపేట (చైతన్యరథం): లక్షలాది ఎకరాలకు సాగునీరు, లక్షలాది మంది తాగునీరు అందించే ప్రకాశం బ్యారేజీని కూల్చేయాలని జగన్ రెడ్డి కుట్రకు తెరతీశారని, వైసీపీ నాయకులకు చెందిన ఇసప బోట్లను వదిలిపెట్టి బ్యారేజీని కూల్చే ప్రయత్నం చేశారని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం రఘురామ్ వ్యాఖ్యానించారు. ఈ కుట్రలో నిజాలు త్వరగా వెలికితీసి దోషులపై దేశద్రోహం కింద కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జగ్గయ్యపేటలో నిర్వహించిన మీడియా సమావేశంలో నెట్టెం రఘురామ్ మీడియాతో మాట్లాడుతూ... ప్రకాశం బ్యారేజీ వరదలో అనేక లక్షల మంది ఇళ్లు నీట మునిగి ఏ మాత్రం బయటకు రాలేని పరిస్థితుల్లో ఓవైపు సీఎం చంద్రబాబునాయుడు, ప్రభుత్వం సహాయక చర్యలు చేపడుతుంటే.. మరోవైపు ఏ మాత్రం కూడా ప్రజల పట్ల బాధ్యత లేని వైసీపీ నాయకులు ఏ రకంగా దుర్మార్గానికి పాల్పడారనే దానికి ప్రకాశం బ్యారేజీకి ఢీకొట్టిన పడవలే ఉదాహరణ అని అన్నారు. ఈ బోట్లు వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రాఘురాం అనుచరులు, బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్ అనుచరులకు చెందినవిగా ప్రాథమిక సమాచారం ఉందని, గుంటూరు జిల్లా ఉద్దండరాయునిపాలెం వద్ద ఇసుక అక్రమ రవాణా ఉపయోగించే పడవలను గొల్లపూడి రేవుకు తీసుకొచ్చి ప్లాస్టిక్ తాడుతో కట్టి వదిలేయడం దారుణమన్నారు. ఈ బోట్లు ఢీ కొని ప్రకాశం బ్యారేజీ దెబ్బతింటే వందల గ్రామాల ముంచేయాలని, తరువాత ప్రభుత్వం వైఫల్యమంటూ ప్రచారం చేసుకోవచ్చు అనే దుర్మార్గపు క్రీడకు పాల్పడారంటే ఎంతో హింస ప్రవృత్తి, ఎంతటి దుర్మార్గపు ప్రవృత్తిని వైసీపీ నేతలు అవలంభిస్తున్నారో ప్రజలు గ్రహించాలన్నారు. వీరిని హింసవాదులు, టెర్రరిస్టులు అని అనాలో అర్థంకానీ పరిస్థితి అని, వాళ్ల రాజకీయాల కోసం ఏమైనా సరే ప్రజలను పట్టించుకోకుండా అందరినీ బలి తీసుకోవాలనే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. బుడమేరు పొంగి ప్రజలు వరదల్లో ఇబ్బందులు పడుతుంటే జగన్ మాత్రం బెంగళూరులో కూర్చొని బురద రాజకీయం చేస్తున్నారని ఇలాంటి వారిని సమాజం నుంచి వెలేయాలని నెట్టెరం రఘురామ్ కోరారు. ఈ కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధులు తాళ్లూరు వెంకటేశ్వర్లు, షేక్ అన్వర్, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు, కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిజం నిష్పక్షపాతంగా ఉండాలి:ఎమ్మెల్యే నసీర్

జర్నలిజం సమాజాన్ని గాడిలో పెట్టే ఒక ప్రక్రియ అని , నీతి నిజాయితీ లతో కూడిన జర్నలిజం వలన సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది అని ఎమ్మెల్యే నసీర్ అన్నారు . ఈరోజు అమరావతి న్యూస్ క్రొత్త ఛానల్ లోగో అవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని యెనుబర్ల లోకేష్ %జజుా% గా ఏర్పాటు చేసిన ఈ ఛానల్ దినదిన అభివృద్ధి చెంది సాటిలైట్ న్యూస్ చానల్స్ లో అగ్రగామిగా వెలుగొండలని ఆశీర్వదించారు. విలువలతో కూడిన జర్నలిజం చేయాలని సమాజానికి ఉపయోగపడే ప్రత్యేక కథనాలు రూపొందించాలని ఎమ్మెల్యే నసీర్ గారు సూచించారు. ఈ న్యూస్ ఛానల్ లోగో అవిష్కరణ కార్యక్రమంలో కార్పొరేటర్లు యెల్లవుల అశోక్, గొల్ల ప్రభాకర్ , పటాన్ జమీర్, వంగర ఏడుకొండలు , పెడతల బాబు రావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# వరద బాధితులను ఆదుకుందాం రండి

- పల్లె సింధూరరెడ్డి పిలుపుతో బాధితులకు అండగా నిలిచిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు

పుట్టపర్తి (చైతన్యరథం): వరద బాదితులను ఆదుకోవడానికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు ముందుకు రావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రజలు స్పందించి ఆదుకొనేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపు మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలోని నల్లమాడ మండలంలో టీడీపీ తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో 100 క్వింటాళ్ల బియ్యం, దుస్తులు సరుకులు సేకరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడుతూ... విజయవాడ వరద బాధితులను ముఖ్యమంత్రి అహర్నిశలు శ్రమించి ప్రజలను ఆదుకున్నారని పేర్కొన్నారు. తమవంతు సాయంగా వరద బాధితులను ఆదుకోవడానికి పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి సుమారు 1000 క్వింటాళ్ల బియ్యం, సరుకులు, దుస్తులు సేకరించి వరద బాధితులను మనవతా దృక్పథంతో ఆదుకుంటామని పేర్కొన్నారు.మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఏపిలో ఇలాంటి విపత్కర పరిస్థితిని చూడలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా వరదల్లో చిక్కుకున్న వరద బాధితులను ఆదుకొని వారి పాలిట ఆపద్బాంధవుడిగా నిలిచారని కొనియాడారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో బాధల్లో ఉన్న వారిని ఆదుకోవడం మన కర్తవ్యమని, వరద బాధితులను ఆదుకోవడానికి అందరూ ముందుకు రావాలని పల్లె రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలే శివ శంకర్, మంజునాథ్‌రెడ్డి, రామచంద్ర , బుట్టి డాక్టర్ నాగభూషణం, సలాం ఖాన్, బాబా వలి, మస్తాన్, రాయుడు, అబ్బాస్, రషీద్, గన్ రెడ్డి, శివారెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# వరద బాధితులకు తోడుగా రాజమండ్రి లయన్స్ క్లబ్

◆మూల్పూరి ఉపేంద్ర, వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో తొట్లవల్లూరులో సహాయక కార్యక్రమాలు




పామర్రు (చైతన్యరథం): బాధితులకు భరోసా కల్పించడంలో ఎప్పుడూ ముందుంటామని లయన్స్ క్లబ్ మరోసారి నిరూపించింది. ఆంధ్రప్రదేశ్ లయన్స్ జీఎస్టీ కోఆర్డినేటర్, మూల్పూరి ఉపేంద్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి ఆధ్వర్యంలో పామర్రు నియోజకవర్గం తొట్లవల్లూరులో వరద బాధితులకు నిత్యావసరాలు సరఫరా చేశారు. కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా నిరాశ్రయులైన వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. రాజమండ్రి లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. రూ.1.40 లక్షల విలువైన నిత్యావసర సరుకులు, మంచినీరు, ఆహార పదార్థాలతో కూడిన కిట్లను అందించారు. తొట్లవల్లూరు మండలం తుమ్మల పచ్చికలంక, పిల్లివానిలంక, బొట్టిదిబ్బలంక, కనిగిరిలంక, ముదులకలపల్లిలంకలోని వరద బాధితులకు 500కి పైగా కిట్లను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ ఈవీవీ ఈశ్వర్ కుమార్ , జిల్లా మొదటి ఉప గవర్నర్ లయన్ వజ్రపు కోటేశ్వరరావు, జిల్లా ద్వితీయ ఉప గవర్నర్ లయన్ చిట్టినీడు శ్రీనివాస్, పూర్వపు జిల్లా గవర్నర్ లయన్ మాటూరి మంగతాయారు. రీజియన్ ఫోర్ చైర్ పర్సన్ లయన్ ముదునూరు వాణిశ్రీ ,జోన్ చైర్ పర్సన్ లయన్ కొయ్యనకుమారి లయన్స్ క్లబ్ మహిళ ప్రెసిడెంట్ లయన్ అల్లాడ కవిత, క్లబ్ సెక్రటరీ లయన్ గొందేసి మాధవి లత, క్లబ్ సభ్యులు బివివి.పద్మావతి, బి వి వి శ్రీకళ, మద్దుకూరి భవాని లక్ష్మి, కొమందూరు కుమారి, పొట్లూరి మంగతాయారు, పెద్దిరెడ్డి ఉమామహేశ్వరరావు, స్థానిక నాయకులు నెక్కలపూడి మురళి, పాముల శ్రీనివాసరావు, చక్క ఉదయ భాస్కర్, కళ్ళం వంశీకృష్ణారెడ్డి, వల్లూరు రాంబాబు, వీరంకి కృష్ణ, డొక్కు శివ, భీమవరపు వెంకటేశ్వర రెడ్డి, దేవరపల్లి అనిల్, సీలావు సురేంద్ర, చిలి నాని తదితరులు పాల్గొన్నారు.



# పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ

◆నివాళులర్పించిన టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు (చైతన్యరథం): ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, వీర వనిత చాకలి ఐలమ్మ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భముగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి పూలమాలలు వేసి ఘనముగా నివాళ్లర్పించారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి అని గళ్ళా మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగ మల్లేశ్వరావు, కిరణ్,పూర్ణ, లక్ష్మయ్య, మల్లె ఈశ్వరావు,వేములకొండ శ్రీనివాస్, చంద్రగిరిబాబు, అంజయ్య, మురళి,కరీముస్, వీరయ్య, నాగరాజు,దళవాయి కిషోర్,మొవ్వ వేణు, గుఱ్ఱం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# బుడమేరు వరద ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

విజయవాడ చైతన్యరథం: విజయవాడలోని 30వ డివిజన్ బుడమేరు వాగు, కోడూరు వారి వీధి, ముంపుకు గురైన ప్రాంతాలను తెలుగుదేశం పార్టీ కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం పరిశీలించారు. వరద ముప్పుకు గురైన ఇళ్లను అధికారులతో కలిసి పరిశీలించి ప్రభుత్వం నుంచి అందవలసిన సహాయ సహకారాలు అందుతున్నాయా లేవా అని స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముప్పుకు గురైన బుడమేరు వాగు, కోడూరు వారి వీధి లో పర్యటించి ఇంటింటికి వెళ్లి ప్రజల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ముంపు గురైన ప్రజలకు ధైర్యం చెప్పి అధికారులను వీలైనంత త్వరగా నష్టపరిహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశించారు. ముప్పు ప్రాంతాల్లో ఇబ్బందులను చూసి ఆయన చలించి పోయారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులు అందిందా.. లేదా అని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఇంటి వద్ద నిలిచివున్న మురికి నీటిని వెంటనే తొలగించాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. పారిశుధ్య కార్మికులు చేపడుతున్న పనులను పరిశీలించి పారిశుధ్య కార్మికులను అభినందించారు.



# చంద్రబాబు లేకుంటే ఎక్కువ ప్రాణనష్టం చూడాల్సి వచ్చేది

◆అధైర్యపడవద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుందన్న ఎమ్మెల్యే సునీత

◆బాధితులకు నిత్యావసరాలు, కూరగాయల పంపిణీ



విజయవాడ (చైతన్యరథం): వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు లేకుంటే.. ఎక్కువ ప్రాణ నష్టాన్ని చూడాల్సి వచ్చేదని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వరద సహాయక కార్యక్రమాల్లో భాగంగా సీఎం చంద్రబాబు ఆదేశాలతో ఆమె 61వ డివిజన్ బాధ్యతలు తీసుకున్నారు. మంగళవారం ఉదయం నుంచి ఆమె విజయవాడలోని శాంతి నగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఐఏఎస్ అధికారి సూర్యతేజ, పలువురు మునిసిపల్ కమిషనర్లు, కార్పొరేటర్ అభ్యర్థి ఉదయశ్రీ, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే సునీత వెంట వచ్చారు. సాయంత్రం జరిగిన పర్యటనలో మాజీ మంత్రి పీతల సుజాత, అనంతపురం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆలపాటి రాజా, ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ కలసి పలు కాలనీలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను పరిశీలించారు. ఈ పర్యటనలో ఏ ఇంట చూసినా కన్నీరే కనిపించింది. ప్రతి ఇంటి ముందు నీటితో తడిచిన, బురద మయమైన వస్తువులే కనిపించాయి. ఇంట్లో ఉన్న ఆధార్ కార్డ్ మొదలు మొత్తం సర్వం కోల్పోయామని బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుంచి సంపాదించుకున్న డబ్బు, డాక్యుమెంట్లు, ఇతర వస్తువులన్నీ నీటి పాలయ్యాయని కన్నీరు పెట్టుకున్నారు. బాధితుల ఆవేదన చూసి పరిటాల సునీత చలించిపోయారు. ఆ తర్వాత ఉదయం నుంచి రాత్రి వరకు పలు కాలనీల్లో పర్యటిస్తూ.. బాధితులకు నిత్యావసరాలు, కూరగాయలు ఇతర వస్తువుల్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ బాధితుల ఆవేదన చూస్తుంటే.. చాలా బాధగా ఉందన్నారు. వారు సర్వం కోల్పోయి.. సాయం కోసం చూస్తున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 10రోజుల నుంచి చంద్రబాబు గారు రేయింబవళ్లు బాధితులకు అండగా నిలిచారన్నారు. ఎవరు చూసినా వారి కష్టం చెప్పడంతో పాటు చంద్రబాబు సాయం గురించి మాట్లాడుతున్నారన్నారు. వందేళ్ల క్రితం కూడా చూడని వరదలు వచ్చిన సమయంలో.. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో వ్యవహరించకపోయి ఉంటే.. ఇంకా ఎక్కువ ప్రాణ నష్టం జరిగేదన్నారు. ప్రస్తుతం బాధితులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. బాధితులు ఎక్కువగా వాహనాలు, టీవీలు, ఫ్రిడ్జిలు వంటి వాటిని నష్టపోయారన్నారు. వాటిని రిపేరి చేయించే బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. మరోవైపు కాలనీల్లోనూ, ఇళ్లలో బురద చేరిపోయిందని.. వాటిని ఫైర్ ఇంజన్ల ద్వారా శుభ్రం చేస్తున్నామని.. ఇది ఇవాళ రేపు కొనసాగుతుందన్నారు. రెండు మూడు రోజుల్లో సాధారణ పరిస్థితి వస్తుందని.. అప్పుడు నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేస్తామన్నారు. ఎక్కువగా ఇళ్లు, ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఇతర ఆస్తుల డాక్యుమెంట్లు కోల్పోయారని.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని సునీత అన్నారు. బాధితులు పూర్తి స్థాయిలో కోలుకుని.. పునఃస్థితికి వచ్చే వరకు మేము అండగా ఉంటామని సునీత స్పష్టం చేశారు.



# పడవల వెనుక ఉన్న పెద్దలు దేశద్రోహులే

◆ఎంతటి వారినైనా శిక్షిస్తాం : టీడీపీ నేత డేగల ప్రభాకర్

గుంటూరు (చైతన్యరథం): భయంకరమైన కరువు వలసలను నివారించి కృష్ణా,గుంటూరు,ప్రకాశం జిల్లాలతో పాటు గోదావరి జిల్లాలలోని కొన్ని ప్రాంతాలలో సాగు తాగునీరు అందించాలన్న సదుద్దేశంతో ప్రకాశం బ్యారేజీ నిర్మించారని అలాంటి ప్రాజెక్టును కూల్చేయడానికి వైసీపీ నాయకులు కుట్రలు పన్నారని తెలుగుదేశం పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం అర్బన్ పార్టీ కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ... 20 లక్షల ఎకరాలకు సాగునీరు లక్షలాది మంది ప్రజల దాహార్తిని తీరుస్తున్న ఈ ప్రాజెక్టును ధ్వంసం చేయడానికి కుట్ర చేసిన వారిని దేశద్రోహులు కాక ఇంకేమనాలని ప్రశ్నించారు. గుంటనక్కలు ఏ విధంగా అవకాశం కోసం వేచి చూస్తాయో అదేవిధంగా వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 2న ప్రకాశం బ్యారేజీ కి వరద వచ్చిన సమయంలో 5 భారీ పడవలను బ్యారేజీ మీదకు వదిలి నాశనం చేసేందుకు వైసీపీ కుట్ర చేసిందని ఆరోపించారు. వైసీపీ నేతలు చేసిన కుట్ర ఫలితంగా ప్రకాశం బ్యారేజీ లోని 67,68,69 గేట్లు ధ్వంసం అయ్యాయని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీకి ప్రమాదం వాటిల్లితే కృష్ణ, గుంటూరు జిల్లాల పరిస్థితి ఊహించరానిదన్నారు. ఈ పడవ ప్రమాదంపై జగన్‌రెడ్డి ఎందుకు నోరు మెదపడం లేదని, ఈ పడవలకు వైసీపీ రంగులు ఉన్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రకాశం బ్యారేజిని ధ్వంసం చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని, కుట్రలో భాగంగానే ఈ పడవలను వదిలారని ఆరోపించారు. వైసీపీ నేతల కుట్ర ఫలితంగా ధ్వంసమైన కౌంటర్ వెయిట్ లను యుద్ధ ప్రాతిపదికన కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కేసులో నిందితుల ఎంతటి వారైనా శిక్ష తప్పదన్నారు.

చైతన్యరథం

# ఫలించిన కష్టం

వరద ప్రభావిత ప్రాంతాల్లో పదోరోజు సీఎం చంద్రబాబు పర్యటించారు. బుడమేరు గండ్లు పూడ్చిన ప్రదేశాలకు కాలినడకన వెళ్లి పరిశీలించారు. గండ్లు పడిన తీరు, వరద ప్రవాహం గురించి తెలుసుకున్నారు. రాత్రింబవళ్లు కష్టించి పనిచేశాం. వరద సహాయక చర్యలు సంతృప్తినిచ్చాయి. సహాయక చర్యల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నా అంటూ అభివర్ణించారు.









